# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 11 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 184 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 05:51 PM దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణ

ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్- జేఎంఎం ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించకూడదు అంటే ప్రజలు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఐక్యత ఉన్నప్పుడే భద్రత ఉంటుందని పేర్కొన్నారు. గతంలో

మిగతా 2లో..

## సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ సంజీవ్ కన్నా ప్రమాణం

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ కన్నా సోమవారం ప్రమాణం చేయనున్నారు.

మిగతా 2లో..

# హసీనా రీఎంట్రీకి రంగం సిద్ధం..?



### బంగ్లాదేశ్‌లో మారుతున్న పరిణామాలు

### మహ్మద్ యూనస్‌పై ఐసీసీలో ఫిర్యాదు

### యూనస్ ప్రభుత్వంపై తీవ్ర నిరసనలు

### యూనస్ ప్రభుత్వం పతనం దిశగా అడుగులు

షేక్ హసీనా తిరిగి బంగ్లాదేశ్‌కి వెళ్లేందుకు రంగం సిద్ధమైనట్లు వినికిడి. దీనికి తోడు మహ్మద్ యూనస్‌పై అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం(ఐసీసీ)లో ఫిర్యాదు నమోదైంది. ఈ వారం బంగ్లా ఆర్మీ చీఫ్ భారత్‌కి రావడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ బంగ్లాదేశ్ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. అక్కడి రాడికల్ ఇస్లామిక్ గ్రూపులతో అవామీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులు పోరాడుతున్నారు. ఈ పరిణామాలు చూస్తే త్వరలోనే బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం పడిపోతుందనే భావన కలుగుతోంది.యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులు, క్రిస్టియన్స్, బౌద్ధులపై దాడులు జరిగాయి. ఈ దాడులను ఇటీవల ట్రంప్ తీవ్రంగా ఖండించారు. యూనస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడి తాత్కిలిక ప్రభుత్వంలోని ముఖ్యులు భారత్, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా, ఓ విధంగా చెప్పాలంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ పరిణామాలన్నింటిని భారత్ గమనిస్తోంది. బంగ్లాలోని తీవ్రవాద గ్రూపులు షేక్ హసీనాను తమకు అప్పగించాలని భారత్‌ని బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇక ట్రంప్ రావడంతో భారత్ ఇక బంగ్లాలో తన గేమ్ ప్రారంభిస్తుందని తెలుస్తోంది.

పెద్ద తన నొప్పిగా మారింది. మొదటి నుంచి ట్రంప్ వ్యతిరేకిగా యూనస్‌కి పేరుంది. ట్రంప్ గెలిచిన తర్వాత అతను కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పలేదు. మరోవైపు షేక్ హసీనాకు, ట్రంప్‌తో మంచి సంబంధాలు ఉ న్నాయి.నిజానికి బంగ్లాదేశ్‌లో షేక్ హసీనాని గద్దె దించడానికి జో బైడెన్ నేతృత్వంలోని ప్రభుత్వం, అమెరికా డీప్ స్టేట్ పనిచేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ డీప్ స్టేట్ ట్రంప్‌ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉంటుంది. మహ్మద్ యూనస్ బైడెన్, కమలా హారిస్‌కి అత్యంత సన్నిహితుడిగా చెప్పబడుతున్నాడు. ఇతడిని బంగ్లాదేశ్ ప్రభుత్వాధినేతగా చేసిందే జోబైడెన్ అనే వాదన ఉంది. ఈ పరిణామాలు దృష్టిలో పెట్టుకుంటే రానున్న కాలంలో బంగ్లాదేశ్ రాజకీయాలు చాలా మార్పులకు గురవుతాయనేది స్పష్టంగా తెలుస్తోంది.



# సర్వే వల్ల సంక్షేమ పథకాలకు ఇబ్బందులు ఉండవు

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

### వేగం పుంజుకున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కులగణన , సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 87 వేల మంది ఎన్యూమరేటర్లతో ఈ సర్వే కొనసాగుతోందని, సర్వే ప్రక్రియ వల్ల సంక్షేమ పథకాలకు ఎలాంటి కోత పడదని ఆయన స్పష్టం చేశారు.సర్వేలో సేకరించిన సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఆ సమాచారాన్ని మరొకరకంగా ఉపయోగించబడదని ఆయన భరోసా ఇచ్చారు. సర్వే ప్రక్రియ యొక్క ప్రధాన ఉద్దేశ్యం కులాల జనాభా వివరాలను మిగతా 2లో..



# పాలమూరు జిల్లా రూపురేఖలు మారిపోవాలి

### వలసలకు మారుపేరు ఈ జిల్లా..

### ఏటా వేల మంది పాలమూరు నుంచి వివిధ ప్రాంతాలకు వలస

### నారాయణ్ పేట్ - కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### పాలమూరు పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

పాలమూరు జిల్లాలోని చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ పూజారు, అధికారులు, జిల్లా పాలనా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆలయంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.కురుమూర్తి స్వామి ఆలయం పేదల తిరుపతిగా ప్రసిద్ధి పొందిందని కొనియాడిన సీఎం రేవంత్.. తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు ఇక్కడకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని గుర్తు చేశారు. ఎంతో ముఖ్యమైన ఈ ఆలయంలో భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.110 కోట్లతో ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి%ా % ఇంత ముఖ్యమైన ఆలయాన్ని అభివృద్ధి పనులకు అంచనాలు పంపించాలని అధికారుల్ని ఆదేశించారు.సరైన నీటి వనరులు లేక, పంటలు పండక.. ఏటా వేల మంది పాలమూరు నుంచి వివిధ ప్రాంతాలకు వలస వెళుతుంటారు. అలాంటి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. నీళ్లు కోసం, నిధుల కోసమే తెలంగాణ అని చెప్పిన నాయకులు.. పదేళ్ల పరిపాలనలోనూ వలసలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై.. జిల్లాను అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో పనిచేస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇక్కడి ప్రాజెక్టుల్ని పూర్తి చేసి పాడిపంటలతో విలసిల్లేట్లు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలుంటాయని ప్రకటించారు. నారాయణ్ పేట్ %-% కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేసి త్వరలోనే మక్తల్, నాగర్ కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలు పారిస్తామని తెలిపారు.పాలమూరు బిడ్డాగా రాజకీయాల్లోకి ప్రవేశించి.. ఏకంగా ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన రేవంత్ రెడ్డి ఆసక్తికర కామెంట్లు చేశారు. తాను ఈ జిల్లా బిడ్డగా.. ఇక్కడి ప్రజలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టుల్ని పూర్తి చేయకపోతే చరిత్ర క్షమించదని వ్యాఖ్యానించారు. తమ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని కొందరు ఆరోప ణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి, చిల్లర రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. తనపై కోపం ఉంటే రాజకీయంగా తనపై కక్ష సాధించాలని, అంతే తప్ప ప్రాజెక్టులను మిగతా 2లో..

## విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి

### మంత్రి కొండా సురేఖ వెల్లడి

జగిత్యాల జిల్లా నుంచి మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ పార్టీని, ముఖ్యంగా గత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యారంగం పట్ల సరైన దృష్టి ఇవ్వలేదని, విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని ఆమె పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ.. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం

మిగతా 12లో..

## అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు

### దేశంలోని విలువైన వనరులన్నీ వారికోసమే

### తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

దేశంలోని వనరులు, సంపద అంతా ప్రజలకు దక్కాలి కానీ.. కొంత మంది పెట్టుబడిదారులకు కాదని, అలాంటి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఏఐసీసీ సీనియర్

మిగతా 12లో..

## తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం

### దేశంలో ఎక్కడా లేనంత సులభతర వాణిజ్య విధానాలు

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని, అది దేశంలో ఎక్కడా లేనంత సులభతర వాణిజ్య విధానాల ద్వారా సాధ్యమైందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.మలేషియా రాష్ట్రం కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన తెలంగాణా దశాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం ద్వారా, మలేషియా పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేసిన శ్రీధర్ బాబు, తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి తాము వారికి ఆహ్వానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, మలేషియా-భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని, రెండు దేశాల సంస్కృతుల్లో అనేక సారూప్యతలు ఉన్నందున పరస్పర సహకారం సులభంగా జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.మలేషియా పారిశ్రామిక వేత్తలకు డిసెంబరులో తెలంగాణ సందర్శన కోసం ఏర్పాట్లు చేస్తున్నామని కూడా ఆయన పేర్కొన్నారు. అలాగే, తన రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో, తనను ఆదరించిన మిత్రులు, సహచరులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీధర్ బాబు, ఈ సందర్భంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే వంటి నేతల ద్వారా ఎన్నో ప్రోత్సాహాలు, ప్రాధాన్యతలు పొందిందని చెప్పారు. మంత్రిగా పనిచేసిన నలుగురు ముఖ్యమంత్రుల నుంచి కూడా అనేక ప్రోత్సాహాలు, ఆదరాభిమానాలు పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి

అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ మరోమారు ఎన్నిక కావడంతో..ఇప్పుడు మనదేశం కోణంలో చూస్తే సంబంధాలు బలంగానే ఉండే అకాశం ఉంది. ట్రంప్‌తో ప్రధాని మోడీకి మధ్య మంచి మిత్రుత్వం ఉన్న కారణంగా ఆశాజనకంగా ఉంటుందన్న అంచనాలు మొదలయ్యాయి. అయితే ప్రధానంగా హెచ్-1 వీసాలు, గ్రీన్ కార్డులు, ఉద్యోగావకాశాలు వంటి వాటిపైనే యువత దృష్టి సారిస్తోంది. నిజానికి ఇప్పుడు ఉద్యోగ భద్రత అన్నది అమెరికాలో లేకుండా పోయింది. ఏ రోజు ఎవరిని ఊడబెరుకుతారో అన్నది సమస్యగా మారింది. ఈ అంశాల్లో మోడీ కూడా ట్రంప్‌తో అమరమరికలు లేకుండా మాట్లాడాలి. అమెరికాకు మళ్లీ స్వర్ణయుగాన్ని తీసుకువస్తానని అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చెప్పారు. నిజానికి రాజకయిాంగా మార్పు జరిగి నప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా కొత్త ఆశలు పుట్టుకుని వస్తాయి. అగ్రరాజ్యం అమెరికాలో కూడా ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. ఈ రాజకీయ మార్పు అమెరికాను మళ్లీ గొప్పదిగా చేసేందుకు దోహదం చేయగలిగితే..అది ప్రపంచ దేశాలపైనా ప్రభావంచూపుతుంది. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అతిపెద్ద రాజకీయ ఉద్యమంగానే చూడాలి. బైడెన్ వయసు మీద పడడంతో సరిగ్గా నిర్ణయాలు తీసుకోలేక పోయారు. అలాగే కమలా హారిస్ కూడా అధ్యక్షుడిని ప్రభావితం చేసి ధృఢమైన నిర్ణయాలకు అడుగువేయలేక పోయారు. ఇది ఓ రకంగా సగటు అమెరికన్లను కలచి వేసిందనే చెప్పాలి. అందుకే గతంలో ఎప్పుడూ లేనంతగా అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని ట్రంప్ చేజిక్కించుకున్నారు. అందువల్ల ఈ విజయానికి మరింత ప్రాముఖ్యత ఉంది. అమెరికా ను బలంగా, సురక్షితంగా, సుసంపన్నంగా చేసేవరకు విశ్రమించబోనని కూడా ట్రంప్ ప్రకటించారు. దేశాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో, తన కర్తవ్య నిర్వహణలో ప్రజలంతా చేతులు కలపాలని కోరుతున్నట్లుగా కూడా ట్రంప్ ప్రకటించారు. అమెరికా చరిత్రలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఏకపక్షంగా ట్రంప్ విజయానికి దోహదపడ్డారు. భిన్నమైన సంస్కృతులు నేపథ్యాలున్నవారు ఉమ్మడి లక్ష్యాల కోసం ఏకతాటిపైకి రావడం చరిత్రాత్మకం. ప్రజలకిచ్చిన వాగ్దానాలు పూర్తిచేయడంలో ఏ శక్తీ తనను ఆపజాలదని ట్రంప్ కూడా ధృడంగానే ఉన్నారు. అసలైన అమెరికన్లకు దేశంలో ఉద్యోగ అవకాశాలు దక్కకుండా పోతున్నాయనీ, అమెరికా ఉత్పత్తుల అమ్మకాలకు అన్నిచోట్ల అడ్డంకులు ఎదురవుతున్నాయన్నదే ట్రంప్ నినాదం. తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు కూడా ఆయన ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ట్రంప్ పదేపదే చెబుతు న్నట్లుగా.. అమెరికా ఎదుర్కొంటున్న ఈ సమస్యకు కారణం నాలుగు దశాబ్దాలుగా ఆ దేశ పాలకులు అనుసరించిన విధానాలేనని చెప్పవచ్చు. అలాగని అమెరికా మీద ఆధారపడ్డ ఇతర దేశాల వారిని చులకన చేయడం కూడా మంచిది కాదు. అన్ని దేశాల ఆర్థిక విధానాలను నయానా భయాన సరళీకరించి విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచేలా చేసింది అమెరికా విధానకర్తలే. 1990ల నుంచి బాగా ఊపందుకున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక దశ దాటిన తర్వాత అవసరమైన స్థాయిలో అమెరికన్ యువతకు ఉద్యోగాలను సృష్టించలేదు. ఈ రంగంలో కూడా చౌకగా లభ్యమయ్యే ఆసియా నిపుణులే ఎక్కువగా లబ్ది పొందారు. ఇటీవల వచ్చిన కృత్రిమ మేధో సాంకేతిక పరిజ్ఞానం కూడా ఊడిపోయే ఉద్యోగాలతో పోల్చితే సృష్టి అయ్యే ఉద్యోగాల సంఖ్య తక్కువే. కోవిడ్ అనంతరం ఐటీ రంగంలో హేమాహేమీలు అనదగిన కంపెనీలు కూడా పోటీలు పడి ఉద్యోగులను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ ప్రధానంగా మధ్యతరగతి శ్వేత జాతీయులను ఆకర్షించడమే లక్ష్యంగా చేసుకుని రాజకీయాలను మొదలుపెట్టారు. మొదటిదఫా అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడేనాటికే ఆ దిశలో అడుగులు వేసి విజయం సాధించారు. శ్వేతజాతి మధ్యతరగతికి ఉద్యోగ అవకాశాలు దక్కకపోవటానికి విదేశాలే కారణమని దుమ్మెత్తిపోశారు. తన ఉత్పత్తులతో అమెరికా మార్కెట్‌ను ముంచెత్తిన చైనాతో మొదలుపెట్టిన రాజకీయయుద్ధంలో అవసరమను కున్న చోట భారత్‌నీ లాగారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ విపరీతంగా దిగుమతి సుంకాలు విధిస్తోందని విరుచుకుపడ్డారు. తాజా ఎన్నికల్లో అయితే మంచి జీతాలుండే ఉద్యోగాలన్నిటినీ భారతీయులు కొట్టేస్తున్నారనీ ఆక్షేపించారు. వివిధ రంగాల్లో అమెరికా ఆధిపత్యం తగ్గటానికి, ఉద్యోగాల క్షీణతకు ఇతర దేశాల చర్యలే కారణమన్నట్లుగా ఆయన చేసిన ప్రచారానికి లక్ష్యం శ్వేత జాతీయులను ఆకర్షించడమే. అమెరికా జనాభాలో 60 శాతానికి కాస్త అటుఇటుగా ఉన్న శ్వేతజాతీయులను తనవైపు తిప్పుకోవటంలో మొదటిసారిలాగే రెండోసారి ట్రంప్ విజయం సాధించారు. శ్వేతజాతీయుల ఆధిపత్యానికి ముప్పు ముంచు కొస్తుందనే ఒకరకమైన భయాన్ని, ఆందోళనను కలిగించటంలో ట్రంప్ సఫలీకృతమయ్యారు. ఉద్యోగ భద్రతను, ఉద్యోగ కల్పనను తగినంత ఇవ్వలేని ఆర్థిక వ్యవస్థ అభద్రతా సమాజాన్ని సృష్టిస్తుంది. కాలం గడుస్తున్న కొద్దీ రాజకీయ నాయకుల్లో మార్పుని చూడటం సహజం. కానీ ట్రంప్‌ని నిశితంగా చూసిన వారెవరూ ఆయన ఆలోచనల్లో మార్పు వచ్చిందని భావించటం లేదు. నియంతలే కాకుండా, ప్రజాస్వామ్య ఎన్నికల ద్వారా అధికారం చేపట్టి నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్న నేతలు ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టటాన్ని తమకు సానుకూలంగా భావిస్తున్నారు. రష్యా అధినేత పుతిన్ కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది. రష్యా పెట్టే షరతులకు ఉక్రెయిన్ అంగీకరించేలా చేసి యుద్ధాన్ని విరమింపచేస్తానని ట్రంప్ బహిరంగంగానే ప్రకటించారు. ఇజ్రాయెల్ నేత నెతన్యాహుకు కూడా ట్రంప్ పట్ల వ్యతిరేకత ఉందని చెప్పలేం. హమాస్ నిర్మూలన పేరుతో గాజాలో సాగుతున్న నరమేధాన్ని ఆపేలా ట్రంప్ తనపై ఒత్తిడి తెస్తారని ఇజ్రాయెల్ పాలకవర్గాలూ భావించటం లేదు. వీటన్నిటికంటే ముఖ్యమైంది వాతావరణ మార్పులపై కార్యాచరణ. అసలు వాతావరణ మార్పులే ప్రమాదకరంగా లేవనీ ప్రమాదకరమని ప్రచారం చేసే వాళ్లవి డొల్ల వాదనేనని ట్రంప్ అనేకసార్లు ఈసడించారు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రకటించారు. పాత వైఖరికే కట్టుబడి ట్రంప్ వ్యవహరిస్తే ప్రపంచానికి వాతావరణపరంగా గడ్డుకాలం తప్పదనే అనుకోవాలి. మొత్తంగా భారత్‌తో ఉన్న సంబంధాల విషయంలో పెద్దగా కఠిన వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉండకపోవచ్చు.

## నెతన్యాహు చీఫ్ ఆఫ్ స్టాఫ్‌పై తీవ్ర ఆరోపణలు..!

ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహూ కార్యాలయ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జాచి బ్రేవర్మన్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. సైన్యంలో ఉన్నత స్థాయి అధికారిని కొన్ని వీడియోలు చూపి బెదిరించి యుద్ధ సమయంలో కీలక సమావేశాల మినిట్స్ మార్చేసినట్లు కేఎన్ఏ పత్రిక ఆరోపించింది. ఇందుకోసం బ్రేవర్మన్ సదరు ఐడీఎఫ్ అధికారికి సంబంధించిన



సున్నితమైన దృశ్యాలను ప్రధాని కార్యాలయ సీసీటీవీ నుంచి సంపాదించినట్లు పేర్కొంది.ఒక ఐడీఎఫ్ అధికారికి ప్రధాని కార్యాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగినితో సంబంధం ఉంది. దీనికి సంబంధించిన వీడియోలను బ్రేవర్మన్ సంపాదించి.. సదరు అధికారిపై దర్యాప్తు చేయాలని ఐడీఎఫ్ చీఫ్ హలావీని కోరారు. దీనిపై సైన్యం దర్యాప్తు నిర్వహించి వారి సంబంధంలో అధికార దుర్వినియోగం ఏమీ లేదని తేల్చిచెప్పింది. మరోవైపు ప్రధాని కార్యాలయ సిబ్బంది సదరు మహిళా ఉద్యోగినిపై అనుమానం ఉందని చెప్పి.. ఆమె ఫోన్ తీసుకొని ఐడీఎఫ్ ఆఫీసర్‌తో సంభాషణలను వెలికి తీసినట్లు తేలింది. ఈ మొత్తం వ్యవహారంపై ఇజ్రాయెల్ పోలీసులు పీఎంవో సిబ్బందిని ఇప్పటికే ప్రశ్నించారు. దాదాపు వారం రోజుల క్రితం ప్రధాని కార్యాలయం నుంచి అత్యంత సున్నితమైన సమాచారం లీకైందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అదే సమయంలో బ్రేవర్మన్ పీఎంవో సీసీ టీవీ దృశ్యాలను యాక్సెస్ చేసినట్లు తాజాగా విమర్శలు మొదలయ్యాయి. గత వారం ఆర్మీ ఇంటెలిజెన్స్‌కు చెందిన కీలక పత్రాల్లోని సమాచారాన్ని విదేశీ పత్రికలకు లీక్ చేసిన ఆరోపణలపై నలుగురు ఐడీఎఫ్ సిబ్బంది, నెతన్యాహు ప్రతినిధిని అరెస్టు చేశారు. ఈ లీక్ కారణంగానే హమాస్‌తో బందీల విడుదల ఒప్పందం కుదరలేదన్న ఆరోపణలున్నాయి.

# పాలమూరు జిల్లా రూపురేఖలు మారిపోవాలి

మొదటిపేజీ తరువాయి..

అడ్డుకోవద్దని అభ్యర్థించారు. తరతరాల వెనుకబాటును సరిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నాలకు..అడ్డుకుని జిల్లా అభివృద్ధిని కుంటుపరచవద్దని అన్నారు. లేదని ప్రాజెక్టులకు అడ్డంకులు సృష్టిస్తే.. పాలమూరు జిల్లా ప్రజలు మిమ్మల్ని క్షమించరని అన్నారు. అలాంటి వాళ్లంతా చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదు హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా తాను ఎక్కడ ఉన్నా.. జిల్లా అభివృద్ధిని కాంక్షించేవాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ.. పాలమూరు జిల్లాలో 2 వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకరించిందని వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఏ కంపెనీలు వచ్చినా స్థానిక నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు ప్రకటించారు.వెనుకబడిన పాలమూరు జిల్లాలో



గ్రామ గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత తనదే అని ప్రకటించిన రేవంత్ రెడ్డి, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామంటూ అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్‌రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది. మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు కురుమూర్తి ఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్‌రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.


# సర్వే వల్ల సంక్షేమ పథకాలకు ఇబ్బందులు ఉండవు

మొదటిపేజీ తరువాయి..

సేకరించడం, అలాగే రాష్ట్రంలో ఉన్న వివిధ అసమానతలను తొలగించడం అని తెలిపారు. ఈ సర్వే 6వ తేదీ నుండి ప్రారంభమై 30వ తేదీ వరకు కొనసాగనున్నది. సర్వేలో 150 నుండి 175 ఇళ్ల వరకు ప్రతి ఎన్యూమరేటరుకు కేటాయించబడ్డాయి. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగం పుంజుకుంది.

ఇప్పటికే.. అన్ని జిల్లాల్లో సర్వేకు పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై ఎప్పటికప్పుడు స్వయంగా సీఎం ఆరా తీస్తుండడం, జాతీయ స్థాయిలోనూ ప్రాధాన్యాంశం కావడంతో.. పనులన్నీ చకచక పూర్తవుతున్నాయి. సమగ్ర కులగణనకు పక్కా ప్రణాళికతో కార్యచరణను అమలు చేస్తున్న ప్రభుత్వం.. మహా నగరమైన హైదరాబాద్ లోనూ అంతే వేగంగా సర్వేను నిర్వహిస్తోంది. సర్వే చేపట్టిన తర్వాత జీహెచ్ఎమ్ సీ (%+ఎవీజ%) పరిధిలో ఆదివారం ఒక్కరోజే 68 వేల 624 కుటుంబాల సర్వే పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. మొదటి రోజు కొంత మందకొడిగా ప్రారంభమైనా, రెండో రోజు మాత్రం వేగంగా జరిగిందని తెలిపారు.కులగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రాంతాలను జోన్ల వారీగా విభజించిన రాష్ట్ర ప్రభుత్వంగా.. వాటికి సూపర్ వైజర్లుగా ఐఏఎస్ అధికారులను నియమించింది. అలా.. జీహెచ్ఎమ్ సీ(%+ఎవీజ%)లో సమన్వయం కోసం హెచ్ఎమ్ డీఏ(%ఎవీణాూ%) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించింది. వీరి మార్గదర్శనంలో పనిచేస్తున్న సిబ్బంది.. ఎప్పటికప్పుడు సర్వే రిపోర్టును అధికారులకు



చేరవేస్తున్నారు. సర్వేను విభాగాల వారీగా విడదీసిన అధికారులు.. మొదటి దశలో నవంబర్ 6 నుంచి 8 వరకు బ్లాక్ వారీగా ఇంటి నంబర్లు, కుటుంబ సభ్యుల ప్రాథమిక వివరాలు సేకరించి, స్టిక్కర్‌లు అంటించారు. శనివారం నుంచి ప్రారంభమైన రెండో దశ సర్వేలో కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరించడం ప్రారంభించింది. ఈ సర్వేలో సుమారు 70 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తుండగా, ఒక్కొక్క ఇంటికి సర్వే చేసేందుకు సుమారు అర గంట సమయం పడుతోందని న్యూమరేటర్లు తెలుపుతున్నారు. అయితే.. రానురాను సమయం తగ్గుతుందని అధికారులు తెలుపుతున్నారు.ప్రజలకు సంబంధించిన అత్యంత కీలక సమాచారాన్ని సేకరిస్తుండడం, వాటి భద్రతకు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో.. రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. సర్వేలో సేకరించిన డేటాను.. వెంటనే డేటా ఎంట్రీ ప్రక్రియలోకి తీసుకునేందుకు %+ఎవీజ% ప్రత్యేక చర్యలు తీసుకుంది. సర్వే పత్రాలను భద్రంగా నిల్వ చేయడానికి, అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేయడానికి జోనల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు..

## ఓబీసీలను విభజించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

ఓబీసీలు, గిరిజనులు, దళితుల మధ్య ఐక్యత ఏర్పడనంత వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని పేర్కొన్నారు."కాంగ్రెస్, జేఎంఎంలు పన్నే కుట్రల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అధికారాన్ని చేజిక్కించుకోవడానికి అవి ఎంతకైనా దిగజారుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతూ దేశాన్ని దోచుకుంది. ఛోటానాగ్‌పూర్ ప్రాంతంలో 125 కంటే ఎక్కువ ఉపకులాలు ఓబీసీ(%ాదీజ%)లుగా పరిగణించబడుతున్నాయి. ఉపకులాలను ఒకదానితో ఒకటి ఇరకాటంలో పెట్టడం ద్వారా కాంగ్రెస్, జేఎంఎంలు ఓబీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని అనుకుంటున్నాయి. కాబట్టి ప్రజల్లో ఐక్యత ఉంటేనే భద్రత ఉంటుంది" అని ప్రధాని(%ావీ వీశీఱ%) పేర్కొన్నారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370(%ూతీఱశ్రీవ% 370)ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు కోరుతున్నాయని..అది కానీ జరిగితే మళ్లీ మన సైనికులు ఉగ్రవాద దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తీసుకువచ్చారని, ఏడు దశాబ్దాలుగా అక్కడ రాజ్యాంగం అమలులో లేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పేరుతో తొలిసారిగా జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారని, ఇదే అంబేద్కర్(%ూఎవఎుఖీ%)కు ఆయన అర్పిస్తున్న నివాళి అని మోదీ అన్నారు.చొరబాటుదారులను తరిమికొట్టేందుకు, అవినీతి నిర్మూలనకు ఝార ఖండ్‌లో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం అవసరమని ప్రధాని పేర్కొన్నారు. అధికార జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణం సృష్టించిన రిక్రూట్‌మెంట్ మాఫియా, పేపర్ లీక్ మాఫియాలను జైలుకు పంపుతామని, యువత భవిష్యత్తుతో ఆడుకున్న వారిని వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు.రాష్ట్రంలోని హేమంత్ సోరెన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని ప్రధాని ఆరోపించారు. ఇండియా కూటమి ప్రజలను దోచుకుందని దుయ్యబట్టారు. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతికి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దశాబ్ద కాలంగా ఝార ఖండ్‌కు రూ.80,000 కోట్లు కేటాయించడానికి ఇబ్బందులు పడ్డారని..తమ ప్రభుత్వం గత పదేళ్లలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిందని ప్రధాని వెల్లడించారు.

## సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ సంజీవ్ కన్నా ప్రమాణం

ఉదయం 10 గంటలకు ఖన్నా చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం స్వీకారం చేయించనున్నారు. రాష్ట్రపతి భవన్ ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వేదిక అయ్యింది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రత్యక్ష ప్రసారం



కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయస్థానాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు. కాగా ఆదివారంతో సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వారోత్సవాలు నిర్వహిస్తాం

బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఏడాది కిందట కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని.. కానీ ఇప్పటివరకు అందులో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారో ఎవరికీ స్పష్టత లేదని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ది పొందేందుకే సర్వే చేపట్టారని ఆరోపించారు. ఏం సాధించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వారోత్సవాలు జరపాలనుకుంటోందని ప్రశ్నించారు కేటీఆర్. తాము కూడా కాంగ్రెస్ వైఫల్యాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మరోవైపు మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి హరీశ్‌రావు. రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్దాలే అని.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు గ్యారేజ్‌కు పోయాయని విమర్శించారు. రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా



తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని.. వారి బెదిరింపులకు భయపడేది లేదని బీఆర్ఎస్ నేతలు మరోసారి స్పష్టం చేశారు. ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తాము కూడా కాంగ్రెస్ పరిపాలన వైఫల్య వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు.హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాంబుల శాఖ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు, హౌలా మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఎవని అయ్యా సొమ్ము అని అబద్ధాలతో ఫుల్ పేజీ యాడ్లు వేస్తున్నాడని విమర్శించారు. సరిగ్గా సంవత్సరం కింద ఇదే రోజు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఆడపిల్లల ఓట్ల కోసం బలహీన వర్గాల ఓట్ల కోసం దొంగ హామీలను ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా అని నిలదీశారు.

కొత్త పథకాల విషయం దేవుడెరుగు.. ఉన్న వాటిని కూడా కాంగ్రెస్ ఎత్తేసిందని తెలిపారు.ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటిన అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయినంకనే ఎన్నికలు పెట్టాలని ఇంటికి వచ్చే ప్రభుత్వాధికారులను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ప్రజలు నిలదీయాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని తెలిపారు. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వాధికారులపై ఉన్నదని అన్నారు. రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇచ్చిన హామీలపైన, ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పైన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బృందం తమిళనాడులో పర్యటించి అక్కడ బీసీలకు అమలువుతున్న రిజర్వేషన్లను అధ్యయనం చేసిందని కేటీఆర్ తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు మాదిరి తెలంగాణలో కూడా చేయవచ్చు అని పార్టీ బృందం చెప్పిందని పేర్కొన్నారు. మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజీ అన్నారని.. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారని.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా అని ప్రశ్నించారు.

## దాతల కోరికపై అమ్మబడి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, నవంబర్ 10(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి పట్టణం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోంష్ స్వర్గీయ రాచర్ల సునంద మొదటి వర్థంతి సందర్బంగా అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు,బాటసారులకు, సుమారు 200





మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 293వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు రాచర్ల సంతోష్ , బెజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకట క్రిష్ణ , బెల్లంపల్లి బెజెపి పట్టణ అద్యక్షురాలు దార కళ్యాణి , సీనియర్ నాయకులు మద్దెల శ్రీనివాస్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నెవరం తిరుమల చారి, బొమ్మకంటి బాలకృష్ణ, చెందుపట్ల లింగమూర్థి, యం డి యుసుఫ్ పాల్గొన్నారు.

## పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 12 లోగా కళాశాలలో చేరాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ సెంటర్ ఇన్చార్జి మేడ తిరుపతి

బెల్లంపల్లి, నవంబర్ 10(ప్రజా జ్యోతి):
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సుల కోసం మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్లో 800 రూపాయల అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు చెల్లించి




ఈ నెల 12వ తేదీలోగా కళాశాలలో రిపోర్టు చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ సెంటర్ ఇన్చార్జి మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సుల్లో మూడవ విడతలో విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వీరు ఈనెల 12వ తేదీలోగా తమ యొక్క సీపీగెట్ ర్యాంకు కార్డులు, సీట్ అలాట్మెంట్ లెటర్, అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు రిసిప్ట్ మరియు ఒరిజినల్ టి సి ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లో 9959269975 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

దండేపల్లి, ప్రజాజ్యోతి : భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం







దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో దాతల సహకారంతో 30 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్రత మండపన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావులు ఆదివారం ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు కలెక్టర్, ఎమ్మెల్యేలకు శేషవస్త్రంతో సన్మానించా ఆశీర్వచనం చేసి స్వామి వారి లడ్డుప్రసాదం అందజేశారు. అనంతరం దేవస్థాన కార్యాలయంలో జిల్లా కలెక్టర్,డిసిపి ఎగ్గది భాస్కర్,గార్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, దేవస్థాన సిబ్బందిని, పోలీస్, రెవెన్యూ, వైద్య, ఇతర శాఖల వారికి సూచనలు చేశారు. అలాగే అన్నవరంకు దీటుగా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవో సంకటాల శ్రీనివాస్, ఏసిపి ప్రకాష్, జిల్లా అధికారులు, జిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్ల కు తప్పని తిప్పలు..

**కొన్ని చోట్ల సర్వే పై ప్రజల అనాసక్తి..**
**వివరాల కొరకు ఒకటికి నాలుగు సార్లు వెళ్ళాల్సిన పరిస్థితి వుందన్న ఎన్యుమరేటర్లు**
**మా ఆస్తుల వివరాలు మీకెందుకు అంటూ ఎన్యుమారెటర్ల పై ఎదురు దాడి**
**76 ప్రశ్నలతో కూడిన సుదీర్ఘ రిపోర్ట్..**
**అపోహలు వద్దు సర్వేకు సహకరించండి అంటున్న అధికారులు...**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎన్యుమరేటర్ల బాధలు వర్ణనాతీతం. 76 ప్రశ్నలతో కూడిన సుదీర్ఘ రిపోర్టులో వివరాలను నమోదు చేయడానికి వారు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.

కొంతమంది ఆసక్తితో తమ వివరాలు ఇష్టపూర్వకంగా చెబుతున్నప్పటికీ మరి కొంతమంది నుండి విముఖత, విమర్శలు ఎదురవుతున్నాయని ఎన్యమరేటర్లు వాపోతున్నారు. ప్రజా పాలన దరఖాస్తు జాడే లేదు అని, ఆరు గ్యారెంటీ లా అమలు ఊసే లేదని పలువురు ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని, ఇంకొంతమంది మా వ్యక్తిగత వివరాలు మీకెందుకు తెలియజేయాలని, మా వ్యక్తిగత వివరాల గోప్యత కు బాధ్యులు ఎవరనే పలు ప్రశ్నలను ఎదుర్కొంటున్నామని, మా వ్యక్తిగత వివరాలతో పాటు ఆస్తుల వివరాలు మీకెందుకు తెలియజేయాలంటూ మా పైన ఎదురుదాడికి తిరుగుతున్నారని ఎన్యుమరేటర్లు తమ బాధలు చెప్పుకొచ్చారు. పట్టణ ప్రాంతాలలో సర్వే కొంత మెరుగుగా కొనసాగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనే మంద కోడిగా సాగుతుందన్నారు. కుటుంబ యజమానులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు ఉదయం బయలుదేరి సాయంత్రం ఆరు, ఏడు గంటల వరకు కూడా ఇంటికి తిరిగి రావడం లేదని, ఒకటికి నాలుగు



సార్లు వారి ఇంటి కి వెళ్ళవలసి వస్తుందని, అందువల్లే సర్వే కొంతమేరకు నిదానంగా సాగుతుందన్నారు.

**ఏది ఏమైనా సర్వే చేసి తీరుతాం...**

కుల గణనలో మమ్ములను భాగస్వాములుగా చేసి, అధికారులు మాకు అప్పజెప్పిన బాధ్యతలను ఏది ఏమైనా, ఎన్ని కష్టాలు ఎదురైనా సర్వే చేసి మాకు ఇచ్చిన బాధ్యతలను పూర్తి చేసి తీరుతాం అంటున్నారు ఎన్యుమరేటర్లు.

**అపోహలు వద్దు అందరూ సహకరించండి: జిల్లా అధికారులు...**

ఈ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలను ఇందులో పొందుపరుస్తాము. గోప్యత విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానం వద్దు, మీ వివరాలను ఇతరులకు తెలియజేసే ప్రసక్తే లేదని,అందరూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలని అధికారులు తెలిపారు.

**పోలీస్ అధికారులు సర్వే పై పలు సూచనలు...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేపై ఎలాంటి అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. కాకపోతే ప్రజలు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్ గురుంచి ఒక నిర్ధారణకు వచ్చిన



తర్వాతే వివరాలు తెలియజేయాలని,ఎన్యుమరెటర్ ప్రవర్తనలో ఏదైనా సందిగ్ధం కలిగితే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, సర్వే కి సంబంధించి ఎవరు ఓటీపీ పంపరని ఒకవేళ ఎవరైనా సర్వే కు సంబంధించి ఓటిపి తెలియజేయమంటే తెలియజేయకూడదని అన్నారు. అంతేకాకుండా మీ బ్యాంకు నుంచి ఏమైనా నగదు విత్ డ్రా అయినట్టు మెసేజ్ వస్తే వెంటనే 1930 కి ఫోన్ చేసి విత్ డ్రా వివరాలు తెలియజేయాలని సూచించారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించి తప్పు లు లేకుండా నమోదు చేయాలి

### ఓటరు నమోదు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి జిల్లా పాలనాధికారి. రాజర్షి షా .. పలు ప్రాంతాల్లో అకస్మిక తనిఖీ

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 10, (ప్రజా జ్యోతి)
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం





సమాచారాన్ని సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఓటర్ నమోదు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇతని కిలో సర్వే చేపడుతున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న పలు గ్రామాలు బోథ్ మండలం లోని కౌట బి, బోథ్ మండల కేంద్రం, కౌట బి లోని మండల ప్రాథమిక పాఠ శాల లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమం, మునిసి పాలిటి లోని న్యూ హౌసింగ్ బోర్డ్ వార్డ్ నెంబర్ 12 లలో జిల్లా పాలనాధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆదివా రం సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును, స్పెషల్ సమ్మరీ రివిజ న్ ఓటరు నమోదు కార్యక్రమం ను ఆకస్మికంగా పర్యటించి పరి శీలించారు. జిల్లా మావల న్యూ హౌసింగ్ బోర్డ్ గ్రీన్ వల్లే వార్డ్ నెంబర్ 12 లో నీ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో స్వ యంగా ఇంటి యజమాని నుం డి సమాచారాన్ని సేకరించి ఫా రం లో నమోదు చేయించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరా లను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేక రించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా ఫా రం లో ఉన్న అంశాలను ఒకటి కి రెండు సార్లు చదువుకొని త ప్పులు దొర్లకుండా సర్వే నమో దు చేయాలనీ ఆదేశించారు.

జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియ మించడం జరిగిందనీ పారద ర్శకంగా ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించు టకు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్లాలని, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మే రకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమో దు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కో సం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ అధికారులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ సం దర్భంగా ఓటరు నమోదు ను పరిశీలించారు. అనంతరం ము న్సిపల్ పరిధిలో స్థానిక మావ ల న్యూ హౌసింగ్ బోర్డ్ గ్రీన్ వల్లే వార్డ్ నెంబర్ 12 లోనీ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో స్వ యంగా ఇంటి యజమాని నుం డి సమాచారాన్ని సేకరించి ఫా రం లో నమోదు చేయించారు. సర్వే సిబ్బంది నిర్లక్ష్యం వహించ కుండా తెలియకపోతే ప్రత్యేక అధికారులను అడిగి తెలుసు కొని కొట్టి వేతలు లేకుండా పూ రించాలనీ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శుభాష్ చంద ర్, ప్రత్యేక అధికారి జావిద్,ము న్సిపల్ కమిషనర్ సీవియన్ రా జు, ఎంపిడిఓ, పంచాయితి సెక్ర టరీ, ఏఓ, తదితరులు పాల్గొ న్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే వార్డుల అభివృద్ధి

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 10, (ప్రజా జ్యోతి):
గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే వార్డులు అభివృద్ధి చెందా యని మాజీ






మంత్రి జోగు రామ న్న అన్నారు. తన రాజకీయ ప్ర స్థానం ఓడినా గెలిచినా ప్రజ సే వకై నిలబడ తానని, తనను క లవాలంటే ఎలాంటి వీసాలు ఐడి కార్డులు అవసరం లేదన్నా రు, ఎవరు ఎన్ని అపోహలు క ల్పించినా ప్రజలు నమ్మే పరిస్థి తిలో లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని 29 వ వార్డు ఖా నాపూర్ కు చెందిన స్టార్ యూ త్ అసోసి యేషన్ భవనాన్ని మాజీ మం త్రి జోగు రామన్న ప్రారంభించారు. నూతనంగా ఏర్పడ్డ నూతన కమిటీ సభ్యు లు జోగు రామన్న శాలువాతో ఘనంగా సత్కరించారు. అనం తరం నూతన కమిటీ సభ్యుల ను జోగు రామన్న శాలువాతో సత్కరించి అభినందనలు తెలి యజేశారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నే డు నూతన కమిటీని ఏర్పాటు చేసుకొని వార్డు అభివృద్ధికి ముందుకు రావడం అభినంద నీయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణంలోని వా ర్డులలో మౌళిక వసతుల కల్ప నకు కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేపట్టడం జరిగింద న్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. నాళా లు, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణా లు చేపట్టామన్నారు. నేడు వా ర్డులలో ఉండే సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పూర్తి సహక రిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాసంనర్సింగ్ రావ్, అంజాద్ ఖాన్, సనాల్లా హఖాన్, సాజిద్ ఉద్దీన్,మోబి న్, ఏజాజ్ సలీమ్, అత్తఉల్లా, అయూబ్, ప్రు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజావాణి రద్దు

నిర్మల్ టౌన్ నవంబర్,10(ప్రజాజ్యోతి):
సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం రోజు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర సర్వేలో ప్రజలు అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని కోరారు. ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలెవరూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్

బెల్లంపల్లి, నవంబర్ 10(ప్రజా జ్యోతి):
బెల్లంపల్లి పట్టణంలోని హాస్మాన్ బస్తిలో తన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్ ఆర్థిక సాయం అందించి చేయూతనందించారు. బెల్లంపల్లి



పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన గద్దెల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా, ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. తన స్నేహితులతో కలిసి రూ 50 వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గూడెంలో తరలివచ్చిన భక్తులు

### – భక్తులతో కిటకిటలాడిన గూడెం గుట్ట

దండేపల్లి,ప్రజాజ్యోతి: తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం సెలవు దినం





కావడంతో ఆదిలాబాద్ జిల్లా తో పక్కల జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో 534మంది దంపతులు వ్రతాలు చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పదవి విరమణ పొందిన ఐటిడి ఏ ఈఈ బీంరావు కి బంజారా హీరా పురస్కారం

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 10, (ప్రజా జ్యోతి)
రాథోడ్ భీమ్ రావు ఐటీడీఏ ఈ ఈ గా విధులు నిర్వహించి ఇటీ వలే పదవి విరమణ పొందిన సందర్భంగా బంజారా రచయి తల వేదిక ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు రాథోడ్ భీమ్ రావ్ కి "బంజారా హీరా" పుర స్కారంతో సన్మానించి సత్కరిం చారు.ఆయన సాహిత్య సేవకు కృషి చేసినందుకు "బంజారా హీరా" పురస్కారం ఇవ్వడ%శీ% జరిగిందని బంజారా రచయిత వేదిక అధ్యక్షులు డాక్టర్ ఇందల్ సింగ్ బంజారా అన్నారు. ఆది వారం లక్ష్మీషా బంజారా నగర్, పాత ఉట్నూర్ తన నివాసంలో రాథోడ్ భీమ్ రావు నాయక్ కి శాలువాలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సమా జం కోసం కృషి చేస్తున్న వారికి వేదిక సహాకారం ఉ ంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా రచయితల వేదిక గౌ రవ అధ్యక్షులు కవన కోకిల బంకట్ లాల్, ఉపాధ్యక్షులు ప వార్ వినోద్ కుమార్, శ్రీ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు జాదవ్ వసంత్ రావ్ తదితరులు పా ల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని స్థానిక బ్రాహ్మణవాడిలో వెలసియున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హరిహరులకు ప్రీతికరమైన పరమ పవిత్రమైన కార్తిక మాసాన్ని పురస్కరించుకొని కార్తీక మాసం ప్రారంభం నుంచి





25వ ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో మహిళలు,భక్తులు దీపాలను వెలిగించడం జరిగింది. హరిహరులకు ప్రీతికరమైన కార్తిక మాసములో దీపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుందన్నారు. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి రూరల్,నవంబర్ 10(ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లాలోని సవాయి గూడెం గ్రామంలో శనివారం రాత్రి ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తాపడి దుర్మారణం చెందిన గుండాల గోపాలమ్మ, సానే పద్మమ్మ మృతుల



కుటుంబాలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పరామర్శించారు. ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో మహిళా వ్యవసాయ కూలీలు మృతి చెందడం దురదృష్టకరమని ఆయన అన్నారు. మృతుల కుటుంబసభ్యులకు అంత్యక్రియల ఖర్చులకు ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.

## రామాలయంలో దీపారాధన పూజలు

నాగర్ కర్నూల్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం





భక్తి శ్రద్ధలతో కార్తిక మాస దీపారాధన,ఆకాశ దీపోత్సవం,దీప దాన ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. దీపారాధనకు ఒత్తులు,నువ్వుల నూనె, ప్రమిదలు ఉచితంగా భక్తులకు అందజేయడం జరిగిందని,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూల్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగతంగా ఉన్న



పరిచయాలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు రాబోయే రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు, అనంతరం పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు షేక్ ముబారక్,దేవ స్వామి,ఖజా మొయినుద్దీన్,మంగళగిరి నరేందర్,శివ,అలీం, తదితరులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి : కలెక్టర్

### మక్తల్ లో కుల గణన సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో తెలంగాణ ప్రారంభించిన కుటుంబ సమగ్ర కులగణన సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ మున్సిపాలిటీలోని టీచర్స్ కాలనీలో అధికారులతో





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వేను,మరియు ఓటర్ లిస్ట్ కు సంబంధించి బూత్ స్థాయి అధికారులుతో ఓటర్ లిస్టులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, ఉద్యోగం,రాజకీయాలలో వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతో పాటు ఇళ్లకు వెళ్లి సర్వే విధానాన్ని పరిశీలించి ప్రజలతో వివరాలు తెలుసుకొని నమోదు చేసుకునే అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం–2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల 158,159,160, 161,163 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు.

ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం – 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం – 8 ద్వారా చేయాలని సూచించారు. 1–1–2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవాలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకోసం బీఎల్ఓ లు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలన్నారు. బీఎల్ఓలు అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తాసిల్దార్ ఎ.సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు,స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ అధికారులు రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాచార గ్రామం శ్రీమంతుడు జలంధర్ రెడ్డి

### ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం
### సిబిఎం ట్రస్ట్ చైర్మన్ మాజీ జడ్పిటిసి డాక్టర్ అనురాధ

నాగర్ కర్నూల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
తమ సొంత నిధులతో అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో అనుష ప్రాజెక్ట్ ఎండి జలంధర్ రెడ్డి, ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు చేసిన నిజమైన శ్రీమంతుడు జలంధర్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట ఉచిత లక్షల రూపాయలతో గ్రామంలో శ్రీరామ మందిరం నిర్మించడం జరిగిందని, మాచారం గ్రామంలో బిటి రోడ్లు వేయడంతో పాటు మాచారం గ్రామం ప్రాథమిక పాఠశాలలో 16 లక్షల రూపాయలు వేచించి పాఠశాలలను అధునీకరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, అంతకుముందు మాచారం







కంటి వైద్య శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ, అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఉచిత శిబిరంలో 890 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో సర్జరీ అవసరం ఉన్న 130 మందికి, అత్యధిక మొబైల్ థియేటర్ను వినియోగిస్తూ, అదే క్రమంలో కంట్లో శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఇలాంటి కంటి వైద్య ఉచిత శిబిరాలు ఎంతోమంది పేదలకు ఉపయోగపడుతాయని ఆమె వివరించారు. ఇలాంటి జలంధర్ రెడ్డి దాతృత్వం వల్ల సమాజంలోని పేద ప్రజలకు ఉపయోగపడతాయ ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా అనూష ప్రాజెక్ట్ ఎండి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగిన జన్మనిచ్చిన ఊరు తల్లిదండ్రుల రుణం తీర్చుకునే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా మాచారం గ్రామంలో రెండు కోట్ల యాభై గ్రామంలో కూడా మొదటి సారి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రెండోసారి అచ్చంపేట నియోజక వర్గంలో కంటి శిబిరం ఏర్పాటు చేస్తే నియోజకవర్గంలోని ప్రజలు ఉపయోగించుకుంటారని ఉద్దేశంతోనే అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో ఉచిత కంటి రెండవ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అనుషా ప్రాజెక్ట్ ఎండి జలంధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

అంతకుముందు ఉచిత కంటి శిబిరం ముగింపు కార్యక్రమంలో సేవలందించిన సిబ్బందితోపాటు మాజీ జడ్పిటిసి డాక్టర్ అనురాధకు కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ సోదరులు జలంధర్ రెడ్డి రామకృష్ణారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్,, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, చెల్లింగ్ చైర్మన్ దొడ్ల నరసయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం, పార్టీ శ్రేణులు వైద్య సిబ్బంది, కంటి ఆపరేషన్ చేయించుకున్న వాళ్లు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

అలంపూర్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి)
అలంపూర్ పట్టణ పరిధిలో జరిగే సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమా వెంకటేష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పది వార్డుల్లో ఈ సర్వే కొనసాగుతుందన్నారు.



మున్సీపాలిటీలో జరుగుచున్న సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర ఇంటీంటి కుటుంబ సర్వే చేస్తున్న విధానాన్ని అలంపూర్ పట్టణంలోని వివిధ వార్డులను మున్సిపల్ చైర్ పర్సన్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భముగా సర్వేకు ప్రజలందరు సహకరించాలని తెలిపారు. ఈ సర్వే వలన పట్టణంలోని అన్ని కులాల అభ్యున్నతితో పాటు సమాజంలోని వివిధ సామాజిక ఆర్థిక,విద్య,ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి అవసరమైన ప్రణాళికల తయారు చేయడం వాటిని అమలు పరచడానికి తోడ్పడుతుందన్నారు. మన పట్టణంలోని ప్రజలందరు ఎన్యూమరేటర్లకు సరియైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఇంతియాజ్,సఖీనాబీ,సూపర్ వైజర్ నారాయణ ,ఎన్యూమరేటర్లు అన్నపూర్ణ,యాదగిరి ,రామకృష్ణ,పుష్పలత,ఈశ్వరయ్య ,స్వరాజ్ బాబు ,షేక్ షావలీ ,రహ్మతుల్లా ,ధనుంజయ,కృష్ణ,శాంతమ్మ ,మున్సిపల్ సిబ్బంది రామాంజనేయులు , సామేలు ,వినోద్ ,హరికృష్ణ ,మోహిద్ ,పద్మ తదితరులు పాల్గోన్నారు.

## బాలవికాస్ తరగతులు మానవతా విలువలకు తోడ్పడతాయి

### –సత్యసాయి సమితి కన్వీనర్ విశ్వప్రసాద్

నాగర్ కర్నూల్, నవంబర్ 10(ప్రజా జ్యోతి)
సత్యసాయి బాల వికాస్ తరగతులు మానవత విలువలకు





తోడ్పడతాయని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్,సాయి మందిరం, శ్రీనగర్ కాలనీ, ఉయ్యాలవాడ,ఎండబెట్లలో బాల వికాస్ తరగతులు నిర్వహించినట్లు హకీమ్ విశ్వ ప్రసాద్ తెలిపారు. చిన్నారులకు క్రమశిక్షణతో పాటు సంస్కారం తల్లిదండ్రులను గౌరవించడం సామాజిక సేవ అత్యాత్మిక విషయాలను చిన్ననాటి నుండే బాబా వారి ఆశయాలను అనుగుణంగా బాలవికాస్ గురువులు నేర్పుతూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు రాఘవేందర్,సతీష్ కుమార్,రవి కుమార్,సుప్రజా,లలితా,శివమ్మ, సుజాత,అరుణ, చిన్నారులు పాల్గొన్నారు.

## బీసీల చైతన్యం కోసం త్వరలో పాదయాత్ర

### – ఉమ్మడి జిల్లాలో మాత్రం బీసీలను విస్మరిస్తుందని ఆవేదన
### – బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి, నవంబరు 10 (ప్రజా జ్యోతి):
బీసీల చైతన్యం కోసం త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా



వ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. ఆదివారం వనపర్తి పట్టణం లోని నాగయ్య రెసిడెన్సీలో బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాచాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం హర్షణీయమని, ప్రతి ఒక్కరూ కుల గణనకు సహరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం బీసీలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కృషి చేస్తుంటే మరోవైపు కొంతమంది నాయకులు మాత్రం బీసీలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో బీసీలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో చేపట్టబోయే పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు, రూట్ మ్యాపుపై చర్చించేందుకు అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రాఘవేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల వెంకటేష్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎబిజె సత్యం సాగర్, ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం, సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, యాపర్ల మాజీ ఎంపీటీసీ, విక్రమ్ గౌడ్, వై–శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి కుమార్ యాదవ్, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ నాయుడు, యాదవ సంఘం జిల్లా నాయకులు పరుశు రాం యాదవ్, గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, సూగురు శ్రీనివాస్ గౌడ్, మేఘనాథ్ గౌడ్, మత్స్య సంఘం జిల్లా నాయకులు గువ్వల చెన్నయ్య, శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమి కబ్జాపై విచారణ జరిపించాలి: కొమ్ము భరత్ డిమాండ్




నాగర్ కర్నూల్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి)
దళితుల భూమిని కబ్జా చేసిన న్యాయవాదిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒక ప్రైవేటు హాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల పత్రికలలో, మీడియాలో వెలువడుతున్న కథనాల ప్రకారం దేశిటిక్యాల గ్రామం నాగలూర్ పరిధిలోఉన్న మూడున్నర ఎకరాల పై చిలుకు భూమి గురించి న్యాయం చేయమని న్యాయవాది వద్దకు వెళితే న్యాయం చేస్తానని నమ్మించి వారి భూమిని అక్రమంగా పట్టా చేసుకొని కోట్లు విలువ చేసే భూమిని 30 లక్షలకు వారితో మాట్లాడుకోవడం అన్యాయమని ఇలాంటి మోసాలు జిల్లాలో జరుగుతున్నాయని ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం సంపూర్ణంగా విచారణ జరిపి నిజాలు తెల్చాలన్నారు. ఇతర మాఫియా తో కలిసి భూములను చేతులు మార్చుకోవడమే కాకుండా పేదలకు అన్యాయం చేస్తు ఆస్తులను కూడబెడుతున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భగవంతు, శీను, బాలయ్య,రాము, ఊషన్నా,కృష్ణా,రాగూర్, శివ,నాగరాజు, వెంకటస్వామి,జంగయ్య పాల్గొన్నారు.

# రజక(ధోభీ)లను దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించాలి

* ఏదునూరి నరేష్
* కేంద్రం ఆర్డినెన్సును జారి చేసి ఎస్సీ హోదా కల్పించాలి ఏదునూరి వీరన్న



జనగామ టౌన్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి): ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే వృత్తి కులం ఒకే రిజర్వేషన్ అమలులో ఉండాలి కాని అందుకు భిన్నంగా ఉండటంతో ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతున్నాయని ఏదునూరి నరేష్ అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు అధ్యక్షతన 10-11-2024 ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీకొండ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/ 1984 ఆర్డినెన్స్ ద్వారా 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా చేరటం సంతోషకరమైన విషయం కానీ తెలంగాణ రాష్ట్రంలోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారు తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,రాపర్తి యాకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి వెంకటేశ్వర్లు,ఐతరాజు రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేంధర్ ,జిల్లా ముఖ్య సలహాదారులు మోడెల్ పాటి రమేష్, మంతెన కిష్టయ్య,కొడకండ్ల మండల అధ్యక్షులు రాపోలు సోమయ్య,పాసం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల సెంటర్లో వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి



* సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్

కొత్తగూడ నవంబర్ 10(ప్రజాజ్యోతి ) కొత్తగూడ మండల సెంటర్లో వ్యవసాయ మార్కెట్ లేక రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండల సెంటర్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభాకర్ మాట్లాడుతూ మండలం నుండి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు ఉన్నప్పటికీ నేటికీ మండల సెంటర్లో మార్కెట్ ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఐక్యంగా ఉద్యమించి రైతులకు కావాల్సిన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మార్కెట్ లేకపోవడం వల్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లు మక్కలు ప్రభుత్వం కొనకపోవడంతో గత 20 రోజుల నుండి రైతులు ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదీస్తున్నారని అదేవిధంగా మొన్నట్లో కురిసిన అకాల వర్షానికి అనేకమంది రైతు పంటలు తడిసి చేతికొచ్చిన పంట నీళ్ల పాలు చేసుకోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే గ్రామాలలో ఉన్న కొనుగోలు కేంద్రాలలో పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రోజుల తరబడి పంటలను కొనుగోలు చేయకపోవడంతో అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులైన దళారులకు అమ్ముకోవడం జరుగుతుందని దీంతో రైతులు మరింత నష్టపోయి అప్పుల పాలు కావలసి వస్తుందని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని లేనియెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మండల సెంటర్లో వెంటనే ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు నాయకులు గొంది సమ్మన్న, కంగాల పాపన్న, రాజబోయిన రాజు, కొమ్మన్న, నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌నీ కలిసిన సంగాల విక్టరీ బాబు



హసన్ పర్తి / ప్రజాజ్యోతి నవంబర్ 10. గజ్వేల్ నియోజకవర్గం కేసిఆర్ ఫామ్ హౌస్ హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్వపు రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్ధన్నపేట ఇన్చార్జి పదవిలో ఎవరూ లేనందున ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన వర్ధన్నపేట ఇన్చార్జి పదవిని తనకు కేటాయించాలని కేసిఆర్ కు వినతి పత్రం అందజేశారు. తను ఉద్యమం నుండి క్రియాశీలకంగా రాజకీయాలలో ఉన్నానని మరియు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన వాడిగా గుర్తింపు ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి పనులు ప్రతి ఒక్క ప్రజలకు చెరవేరేందుకు తన వంతుగా చాలా కృషి చేశానని తెలిపారు. సాధారణ మరియు ఉప ఎన్నికల్లో లో ఇన్చార్జి గా వ్యవహరించిన ప్రతీ చోటా విజయానికి తోడ్పడుతూ,తన మార్క్ చూపించినట్టుగా తెలిపారు.ఈ విషయాలు విన్న కేసిఆర్ సానుకూలంగా స్పందించారు.



## కుల గణన సర్వే ప్రక్రియను పరిశీలించిన హసన్ పర్తి ఎంపీడీఓ

హసన్ పర్తి / ప్రజాజ్యోతి నవంబర్ -10 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మండలంలోని సిద్దాపూర్, అర్వపల్లి గ్రామాలలో ఆదివారం పరిశీలించారు.ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్ కు ఇంటి సభ్యులు పూర్తి వివరాలు అందించి సహకరించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 150 కుటుంబాలు ఒక్క బ్లాక్ గా వర్గీకరణ చేసి, ప్రతి 10మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ఉంటారని తెలిపారు.ప్రతి రోజు 10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేసి ఈనెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,సూపర్వైజర్ ఫాజిల్, ఎన్యూమరేటర్ గుర్రం శ్రీనివాస్,సిద్దాపురం, అర్వపల్లి పంచాయతి కార్యదర్శులు మేడ యాదగిరి, ఆఫ్షాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...!

* పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
* కాపులకనపర్తి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
* ఏ గ్రేడ్‌కు రూ.2320 కామన్ రకానికి రూ.2300 చెల్లిస్తుంది
* సన్న రకం ధాన్యానికి మాత్రమే రూ.500 బోనస్



సంగెం,నవంబర్10(ప్రజాజ్యోతి): రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మండలంలోని కాపులకనపరి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏ గ్రేడ్ కు రూ.2320,కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని,రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% ఉండాలన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని,లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రవాణ,హమాలీలు,గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్,జిల్లా సహకార అధికారి నీరజ,తహసీల్దార్ రాజుకుమార్,ఎంపీడీవో రవీందర్,వ్యవసాయ అధికారి సి.హెచ్.యాకయ్య,సొసైటీ డైరెక్టర్లు సదిరం చేరాలు,బొమ్మగాని బిక్షపతి,బానోతు కిషన్ నాయక్,సొలగూడి భాస్కర్,సీఈవో రమణాచారి,సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నీటిపారుదల శాఖ అధికారి రవీందర్‌ను పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు



భీమదేవరపల్లి నవంబర్ 10 ప్రజా జ్యోతి: హనుమకొండ జిల్లా భీమదేవర పల్లిపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన... మంచిర్యాల జిల్లా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తున్న కండె రవీందర్ తల్లి ఇటీవల మరణించారు. ఆదివారం కండె లచ్చవ్వ కుటుంబాన్ని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్,కండె సుధాకర్, హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి పరామర్శించారు.

ఈ సందర్భంగా మృతురాలు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులం ఓదార్చి,వారికి మనోధైర్యాన్నిచ్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కండె రమేష్,మాజీ వార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి,దళిత సంఘం నాయకులు గజ్జల వెంకటస్వామి,కండె స్వామి, మృతురాలు కుటుంబ సభ్యులు కండె రవీందర్,కండె సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్. జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి, నవంబర్ 10, ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఐత సంపత్ తండ్రి ఐత మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నిత్యావసర వస్తువులు బియ్యం, నూనె అందించిన ఎస్ ఆర్. ఆర్. ఫౌండేషన్ అధినేత, బి.అర్.ఏస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి,లేతకుల సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, సంధి దేవేందర్ రెడ్డి,చందు మల్లేష్ ఐత కుమార్, ఐత యకయ్య, వేణు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎ స్క్వేర్ ఫుడ్ ప్యాలెస్ రెస్టారెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ టౌన్ నవంబర్ 10(ప్రజా జ్యోతి):- జనగామ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో రెస్టారెంట్ ను ఎమ్మెల్యే పల్లా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. తదనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ ఇందులో ఫుడ్ ఐటమ్స్ చాలా బాగున్నాయి అని, హై క్వాలిటీ లో ఉందని, సిటీ లెవెల్ లో ఉందని యజమాని బెజాడి దివ్య నాగరాజుని అభినందించారు. అనంతరం బేజాడి నాగరాజు మాట్లాడుతూ జనగామలో లభించని అతి రుచికరమైన వివిధ రకాలైన ఫుడ్ ఐటమ్స్, అన్ని రకాల టిఫిన్స్, బిర్యానీ, వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ అతి తక్కువ ధరలో, హై క్వాలిటీలో లభించునని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ పోకల జమున, ప్రేమలత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, జనగామ యూత్ టౌన్ ప్రెసిడెంట్ ఊళ్లేంగుల సందీప్, వార్డ్ కౌన్సిలర్ దయాకర్, బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, బేజాడి యాదగిరి, శేఖర్, మిత్రులు చంద్ర తేజ, జగదీష్, మహేందర్, సత్తి, కిట్టు, మనోజ్, హరీష్, సన్నీ, జోష్, ఘని, ఉప్పి, వేణు, మల్లెల కుమార్, మధు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడాల రవి కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి ,నవంబర్ 10, ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావ ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారంగ్రామంలో అనారోగ్యం తో మరణించిన మామిడాల రవి అంతిమ యాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండే షన్ అధినేత, బి .ఆర్ .ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, శివమణి, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకి ట్రెస్ సైకిల్ అందజేసిన ఎస్.ఆర్.ఆర్ అధినేత. శ్రీనివాసరెడ్డి



రాయపర్తి, నవంబర్ 10, ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలంమొరిపిరాల గ్రామానికి చెందిన నీరుపేద వికలాంగ అభ్యర్థి సిరిమల్ల నాగరాజు కోరడంతో అతని అభ్యర్థన మేరకు ఎస్సార్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వెహికల్ ను తన నివాసంలో అందించిన ఎస్సార్.అర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఏస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

వర్ధన్నపేట నవంబర్ 10 (ప్రజా జ్యోతి ): వర్ధన్నపేట మండలం, చంద్రు తండా, గ్రామము లోని (జగన్ తండా )అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డ బానోతు మైబూ నాయక్.వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.... మైబు నాయక్ ఆత్మహత్య కాదు ప్రభుత్వం చేసిన హత్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి చేసిన మోసపూరిత వాగ్దానాలతో రైతాంగం మోసపోయింది. రైతు మైబు నాయక్ కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారంతో పాటు ఇల్లు కట్టివ్వాలని అన్నారు. రైతుబంధు ఆలస్యం కావడంతోనే మనోవేదనకు గురై రైతు మైబు ఆత్మహత్య పాల్పడ్డాడు .మృతుడి కుటుంబానికి బీ ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు తండా ప్రజలు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట లో సర్వే ను తనిఖీ చేసిన వరంగల్ అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి



వర్ధన్నపేట నవంబర్ 10 (ప్రజా జ్యోతి ): వర్ధన్నపేట పురపాలక సంఘంలో సర్వే ను తనిఖీ చేసిన వరంగల్ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్ధన్నపేట పురపాలక సంఘం నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను 11వ వార్డు, 7 వ వార్డులో ఎన్యుమరేటర్లు సర్వే చేసే నమూనాను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి. సుధీర్ కుమార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అసిఫ్ , ఎన్యుమరేటర్ సూపర్ వైజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు....

**ఇల్లంద కట్రాల లో ఇంటింటి సర్వే....**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా కట్ర్యాల, ఇల్లంద గ్రామాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీడీవో జి. వెంకటరమణ, సూపర్వైజర్ వేణు, రమేష్, కార్యదర్శులు రామారావు, బుస్స శ్రీనివాస్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌కు శుభాకాంక్షలు

వర్ధన్నపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ



వర్ధన్నపేట నవంబర్ 10(ప్రజా జ్యోతి): వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి చాడా మరియా ( సురేఖ) హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో, తిరుమల తిరుపతి దేవసానం బోర్డు మెంబర్ గా నన్నూరి నర్సిరెడ్డి నియమితులైన సందర్భంగా వారికి శాలువాతో సన్మానం చేశారు. వారు మరిన్ని పదవులు పొందాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు...

## పరపతి సంఘాల నిర్వహణ భేష్

- జనతా, జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షులను సన్మానించిన బీజేపీ జిల్లా నాయకులు, కాలనీల అధ్యక్షుడు కర్నె రవిందర్

వరంగల్ సిటీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): నగరంలోని రంగశాయిపేటలో గల జనతా పరపతి సంఘం అధ్యక్షుడు, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ గా సేవలు అందిస్తున్న కేడల మల్లేశం, జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షుడు పోశాల మల్లికార్జున్ గౌడ్ లను న్యూ విశ్వనాథ పరస్పర సహకార పొదుపు సంఘం డైరెక్టర్స్ కర్నె రవిందర్, కంది శ్రీధర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు వలుపదాసు కృష్ణ, కత్తి సాంబయ్యలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కేడల మల్లేశం, పోషాల మల్లికార్జున్ గౌడ్ లు మాట్లాడుతూ సంఘం విలువల గురించి, సంఘ నిర్వహణలో ఎదురయ్యే ఆటుపోట్ల గురించి వివరించారు. కొత్త సంఘాల ఏర్పాటు, ఆవశ్యకత, తదితర అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. సంఘం బలోపేతం కావాలంటే సంఘ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టీవీ రఘురాం, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిగత వివరాలను వెల్లడించిన కలెక్టర్, ఎస్పీ

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ





సర్వేలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ కు తెలియజేశారు.సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా వివరాల నమోదుకై ఎన్యుమరేటర్ జిల్లా కలెక్టర్ ఇంటికి రాగా, జిల్లా కలెక్టర్ తన కుటుంబ పూర్తి వివరాలను ఆధారాలతో సహా ఎన్యుమరేటర్ కు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కుటుంబ సర్వేలో భాగంగా తన వద్దకు వచ్చిన సిబ్బందికి కుటుంబ వివరాలను తెలియజేశారు.నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి నవంబర్ 10(ప్రజా జ్యోతి)
చౌటుప్పల్ మండలం, గౌస్ కొండ లోని ఐ.కె.పి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతం తక్కువగా ఉండే విధంగా చూడాలన్నారు కలెక్టర్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు జరపాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు





తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు.
రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా చూడాలని రైస్ మిలర్ల కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ జేఐ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయండి



నాంపల్లి,నవంబర్,10(ప్రజా జ్యోతి): వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నవంబరు 12న హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర నాయకులు జి విజయ్ కుమార్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్థానిక జర్నలిస్టుల యాజమాన్యులు, అక్రిడేషన్ కార్డులో వివక్ష,ప్లాటు, ఇల్లు, డిమాండ్ల సాధన అంశాలపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ జారికి మార్గదర్శకాలు రూపొందిస్తున్న తరుణంలో ఈ సదస్సు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. తెలంగాణ స్థానిక పత్రికల వాణి సదస్సు వేదికగా కానున్నదని, రాష్ట్రంలో పాత్రికేయుల ఆదరణ చురగొంటున్న డబ్ల్యూ జే ఐ తలపెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్క జర్నలిస్టు మిత్రులు తమ వంతు పాత్ర పోషించాలని వారు కోరారు.

## రాష్ట్రస్థాయి అగ్నిపోటీలకు వెల్లంకి విద్యార్థులు ఎంపిక

రామన్నపేట నవంబర్ 10 ప్రజా జ్యోతి
మేడ్చల్లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు రామన్నపేట మండలం వెల్లకి ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ. సురేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల దేవరకొండలో జరిగిన అండర్ 17 జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జి అభినయశ్రీ ,ఈ శివలీల, సిహెచ్ శ్రీలక్ష్మి ,జి అవంతిక, కే తనుశ్రీ, జి అక్షయ, ఎన్ వైష్ణవి , జె చైతన్య, డి అక్షితలు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. మేడ్చల్లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు వారు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పిడి రేణుకను ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి ఉపాధ్యాయుల సత్తిరెడ్డి ఎం శ్రీనివాసరెడ్డి సిహెచ్ యాదగిరి పారిజాత ఉమామహేశ్వరి స్వప్న హేమలత అభినందించారు.



# ఎన్యుమరేటర్లకే "ఎదురు" ప్రశ్నలు

- .ఇంతకుముందు ఏం చేయలేదు.. ఇప్పుడేం చేస్తారని పెదవి విరుపు
- . రెండవ రోజు సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లపై ప్రజల తీరు
- .ఆస్తులు, భూముల వివరాలు చెప్పేందుకు ససేమిరా..
- . పింఛన్ ఇవ్వడం లేదని ఆవేదన
- .రైతు భరోసా రాలేదని ఆరోపణ
- . ఒక్కో కుటుంబానికి అరగంటకు పైగా తీసుకుంటున్న సమయం
- . కొన్ని చోట్ల కుటుంబాలు లేక వివరాల నమోదులో ఆలస్యం
- . హామీలపైనే ప్రశ్నల వర్షం
- . రెండు రోజులుగా 50925 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్లగొండ జిల్లాలో రెండో దశ సమగ్ర కుటుంబ సర్వేకు ఆదిలోనే ఆటంకాలు ఏర్పడుతున్నాయి. సర్వేలో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికీ స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేసిన ఎన్యుమరేటర్లు శనివారం నుంచి సర్వే చేయడం ప్రారంభించారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించడంతోపాటు ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి (ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేస్తున్నారు. సర్వే చేయడానికి ఒక్కో కుటుంబానికి 30 నుండి 45 నిమిషాల కు పైగా సమయం పడుతోంది. చాలా మంది తమ ఆస్తుల వివరాలు చెప్పేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఎన్యుమరేటర్లు సర్ది చెప్పాల్సిన పరిస్థితి ఎదురైంది. కుటుంబ వివరాలు చెబుతున్న క్రమంలోనే ఆ తర్వాత ఎన్యుమరేటర్ల నుంచి వస్తున్న ప్రశ్నలకు వ్యవసాయం చేస్తున్నా.. రైతు బంధు రాలే.. రైతు భరోసా రాలే.. నా భూమి వివరాలు ఎందుకు అంటూ కొందరు ఎదురుప్రశ్నించారు. పింఛన్ రావడం లేదు.. ఎప్పుడు ఇస్తారు అని తిరిగి ప్రశ్నిస్తుండడంతో నచ్చజెప్పడం ఎన్యుమరేటర్లకు తలకు మించిన భారమవుతోంది. ముఖ్యం గా భూములు, ఆస్తుల వివరాలు చెప్పడం లేదు. వృత్తికి సంబంధించి చాలా మంది గృహిణిలు, రోజువారి కూలీ అని చెబుతున్నారు. ప్రజలు చెప్పిన సమాచారాన్ని తీసుకోవాలనే నిబంధన ఉండటంతో వారు చెప్పిందే ఎన్యుమరేటర్లు నమోదు చేయక



తప్పడం లేదు. కొందరు కులం పేరు చెప్పేందుకు ఆసక్తి చూపకపోవడంతో 998 కోడ్ ఏ సామాజికవర్గం లేదు అంటే 01 కోడ్ తో ఎన్యుమరేటర్లు నోట్ చేసుకున్న ఘటనలు జిల్లా లో కొన్ని ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒక్కో ఎన్యుమరేటర్ 10 ఇళ్లకు మించి సర్వే చేయకపోవడం గమనార్హం. కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది.
అక్కడక్కడ ఎన్యుమరేటర్లుగా ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలు ఉండడంతో ఫారాలు నింపడం వారికి కష్టంగా మారింది. ప్రతిరోజూ ప్రతి ఎన్యుమరేటర్ కనీసం 10 కుటుంబాలు సర్వే చేయాల్సి ఉంది. కానీ, రెండవ రోజు కొందరు ఎన్యుమరేటర్లు సగటున 5 నుంచి 6 కుటుంబాలను మాత్రమే సర్వే చేశారు.

**తలెత్తుతున్న సమస్యలు ఇవే..**

.సర్వేలో ఇచ్చిన బుక్లెట్ ఆధారంగా ఫాం నింపాల్సి వస్తోంది. కేటగిరీల వారీగా బుక్లెట్ చూసుకుంటూ నింపడానికి ఇబ్బం ది పడుతున్నారు. అసిస్టెంట్లు కావాలని అడుగుతున్నారు. కొందరు టీచర్లు సహాయకులను తెచ్చుకున్నారు.
. 18వ కాలంలో చేస్తున్న కులవృత్తి చెప్పడానికి వెనుకాడుతున్నారు. కుల వృత్తి చేయకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.
.152వ కాలంలో చరాస్తులు అంటే టీవీ, రిఫ్రిజిరేటర్, స్మార్ట్ఫోన్, బైక్, కార్, వాషి గ్ మిషన్ వంటి వాటి గురించి అడిగారు. వీటిని అప్పు మీద, సెకండ్ హ్యాండ్లో కొనుగోలు చేసి ఉంటాం.. అవి ఎందుకు అంటూ ఎదురు ప్రశ్నలు వస్తున్నాయి.
.51వ కాలంలో స్థిరాస్తులు అడిగారు. ఆస్తి వివరాలు చెప్పడానికి చాలామంది వెనకడుగు వేస్తున్నారు.
. అలాగే రుణాల విషయంలో చెప్పడానికి ఇష్టపడడం లేదు. మాకు ఉన్న లోన్ మీరు తీరుస్తారా.. ఎందుకు చెప్పాలంటూ ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు.
.క్రిస్టియన్ల విషయంలో కొంత వ్యతిరేకత వస్తోంది. క్రిస్టియన్లను బీసీ సీగా పరిగణిం చాల్సిఉంది. అయితే చాలామంది తమను ఎస్సీలుగానే చెప్పుకుంటున్నారు. వారి వద్ద వున్న ఎస్సీ సర్టిఫికెట్లు చూపిస్తున్నారు. వారిని ఏ కేటగిరీలో తీసుకోవాలో తెలియక ఎన్యుమరేటర్లు గందరగోళానికి గురవుతున్నారు.
. ముస్లింలలో కొన్ని వర్గాలను బీసీ–ఈలో చూపించడానికి లేదు. వారిని ఎక్కడ చూపించాలో కాలం లేదు.
.ఒక్క ఇంటి వద్ద కనీసం 30 నుండి 45 నిమిషాల వరకు టైం పడుతోంది. రెండవ రోజు కావడంతో ఒక్కొకరు ఆరు నుండి 8 ఇళ్లు, పూర్తి చేయగా., కొందరు ఎనిమిది నుంచి పది ఇళ్ల వరకు కొందరు 12 ఇళ్ల వరకు సర్వే నిర్వ హించారు.
.గ్రామాల్లో చాలా ఇళ్లు తాళం వేసి ఉన్నాయి. ఒకవేళ ఇంట్లో పెద్దలు ఉన్నా ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం లభించడం లేదు. లోన్లు, ఆధార్ కార్డులు, ధరణి పాసుబుక్కులపై సరైన సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది.
.రుణాల విషయంలోనూ వ్యతిరేకత వస్తోంది. ఇన్ కమ్ టాక్స్ కట్టేవాళ్లు సైతం చెప్పటానికి ఇష్టపడడం లేదు. రుణాలు ఉంటే ప్రభుత్వం ఏమైనా తీరుస్తుందా అంటూ ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు.

**ఆరు గ్యారంటీల పై ప్రశ్నలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అంటూ ప్రజలు సర్వే కోసం వారి వద్దకు వచ్చిన ఎన్యుమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఆసరా పెన్షన్ల పెంపు, రెండు లక్షల పంట రుణమాఫీ, మహాలక్ష్మి పేరుతో మహిళలకు 2500 రూపాయలు తదితర విషయాలపై ప్రశ్నిస్తున్నారు. దీంతో వారు ఎలాగో అలాగా వారికి సర్ది చెప్పి సర్వే పూర్తి చేస్తున్నారు.

**మందకోడిగా సర్వే...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే రెండు రోజులుగా మంద కోడిగానే సాగుతూ ఉంది. మొదటిరోజు మొదటి రోజు 20291 కుటుంబాల సర్వే పూర్తికాగా, రెండవ రోజైన ఆదివారం 30634 కుటుంబాల సర్వే పూర్తయింది. జిల్లావ్యాప్తంగా రెండు రోజులు ముగిసేనాటికి 50925 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తయింది.

**కలెక్టర్ తనిఖీ...**

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లిలోని లక్ష్మీపురం, గాంధీనగర్ వీధిలలో సమగ్ర కుటుంబ సర్వే ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడారు. నిర్భయంగా సర్వే సిబ్బందికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లలు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సర్వే ని వేగవంతం చేయాలని సూచించారు.

## ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి

### . ప్రజల నుండి ఎలాంటి డాక్యుమెంట్ల కు బలవంతం చేయవద్దు
### . డేటా ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ప్రజాజాతి ప్రతినిధి:
ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఇండ్ల సమగ్ర కుటుంబ సర్వే ను నిర్దేశించిన సమయంలో పూర్తిచేసే విధంగా సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఆమె అధికారులతో సమగ్ర కుటుంబ సర్వే పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. శని, ఆదివారాలు రెండు రోజులలో సర్వే చేయాల్సిన గృహాలు, చేసిన గృహాలు పర్సెంటజీ లతో సహా ఆమె సమీక్షించారు. మున్సిపాలిటీ స్థాయిలో గృహాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లు సర్వే బాగా నిర్వహించారని, గ్రామీణ ప్రాంతంలో కొన్ని మండలాలలో తక్కువగా ఉందని, ఈ మండలాలు తప్పనిసరిగా సర్వేను వేగవంతం చేయాలని, సోమవారం నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో నిర్దేశించిన లక్ష్యంలో 25 నుండి 30 కవర్ చేయాలని ఆదేశించారు. అంతేకాక సర్వే నాణ్యతతో ఉండాలని, పూర్తి వివరాలు సేకరించాలని, ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్ల కోసం ప్రజలను బలవంతం చేయవద్దని అన్నారు. ఈ రెండు రోజుల్లో చేసిన సర్వే, రానున్న వారం రోజుల్లో చేసే సర్వే లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు



ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా 10 శాతం కన్నా తక్కువ సర్వే చేసిన మండలాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పాఠశాలలో ఉన్న టీచర్ల అందుబాటును దృష్టిలో ఉంచుకొని, ఎన్యుమరేటర్లు అంకితమై పనిచేయాలని చెప్పారు. సబ్ కలెక్టర్, ఆర్డీవో లు ప్రతి రోజు సర్వేపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి సర్వే వేగవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సర్వేను సీరియస్ గా తీసుకోవాలని ఆమె సూచించారు. డేటా ఎంట్రీ సైతం వేగవంతం చేయాలని అన్నారు. సూపర్వైజర్లు ఏరోజు సర్వే చేసిన ఫారాలను అదే రోజే ఎంపీడీవోకు అప్పగించాలని అన్నారు. అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సర్వే ఫారాలలోని అన్ని కాలమ్స్ నింపాలని ఈ విషయంపై సూపర్వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఫారాలు తీసుకునేటప్పుడు పరిశీలించి తీసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్సు కు హాజరయ్యారు.

## రహదారిపై ట్రాక్టర్ బోల్తా తప్పిన పెను ప్రమాదం

అనంతగిరి నవంబర్10 ( ప్రజా జ్యోతి):
రహదారిపై ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతుల వివరాల ప్రకారం... జక్కపల్లి గ్రామానికి చెందిన కొత్త లక్ష్మారెడ్డి చనుపల్లి నుండి త్రిపురవరానికి ధాన్యం లోడుతో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడినట్టు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని ప్రాణాలతో బయటపడినట్టు తెలిపారు. ట్రాక్టర్ పొలంలో బోల్తా పడడంతో ధాన్యం నేలపాలై తీవ్ర నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



# వరికోత కష్టాలు...

- -యంత్రాలకు పెరిగిన అద్దె ధరలు
- -గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత
- -సతమతమవుతున్న అన్నదాతలు
- -ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాల రాక
- -యంత్రాలకు 1గంటకు రూ.3వేల-3వేల500ధర



**రాష్ట్రంలో వానాకాలం(ఖరీఫ్)లో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలీ ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు కోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో వానాకాలం సీజన్ లో లక్షల ఎకరాల్లో వరి పంట సాగైయింది.**

నిడమనూరు,నవంబర్ 10(ప్రజాజ్యోతి):
వరి పంటలు గత వారం రోజుల నుంచి కోతలు మొదలైయ్యాయి. కూలీల కొరత, పెరిగిన కూలీల ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల కోతలు దాదాపు ఒకే సమయంలో మొదలై సుమారు 30-45 రోజుల వరకు కొనసాగుతాయి. రైతులు ఒక్కసారిగా కోతలు ప్రారంభిస్తుండటంతో డిమాండ్ పెరిగి యంత్రాల కొరత నెలకొంటోంది. దీంతో కొందరు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర,

యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.3000 నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది వానాకాలంతో పోల్చితే గంటకు రూ.500 నుంచి 1000 దాకా పెరిగిందని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు రూ.500 నుంచి 800 వరకు అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలీ ఖర్చు పెరగడంతోపాటు ఎక్కువ సమయం పట్టే అవకాశముండటంతో రైతులు హార్వెసర్లపైనే అధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచకతప్పలేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు.

**-రాష్ట్రంలో 20వేలకు పైగానే హార్వెస్టర్లు..**

కర్ణాటక రాష్ట్రాల నుంచి హార్వెస్టర్లను తెప్పిస్తూ అధిక ధరలకు అద్దెకు ఇస్తున్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నిడమనూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి(సాగర్) ,పెద్దవూర ,గుర్రంపోడు, మాడ్గులపల్లి, మిర్యాలగూడ,వేములపల్లి, దామరచర్ల,అడవిదేవులపల్లి, మండలాలల్లో ప్రస్తుతం ప్రతిరోజూ 90 -150వరకు యంత్రాలతో వరి కోతలు సాగుతున్నాయి. వీటిలో 70-100మాత్రమే నల్లగొండ జిల్లాకు చెందినవి. మిగిలిన హార్వెస్టర్లు ఇతర రాష్ట్రాల నుంచి రప్పించినవి . ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేలకు పైగా యంత్రాలు వరి పంటలు కోస్తున్నట్లు అంచనా వేశారు.

**-'సేవా కేంద్రం'పై పట్టింపేదీ..**

ఒక్కో హార్వెస్టరు ధర ధర రూ. 25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుంది. వీటి కొనుగోలు సాధారణ రైతులకు భారమే. దీన్ని దృష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. గ్రామాల్లో 'యంత్రాల సేవా కేంద్రం'



ఏర్పాటు చేసి యంత్రాలను తక్కువ అద్దెకు ఇచ్చేలా చూడాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతున్నా తెలంగాణలో మాత్రం వాటి గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం యంత్రలక్ష్మి పథకాన్ని నిలిపేయడంతో రైతులకు రాయితీ యంత్రాలను ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ అధికారులు వ్యాఖ్యానించారు.

**-ఒక ఎకరం కోతకు రూ.3వేల-3500**

**చల్లా శ్రీనివాస్ రెడ్డి, రైతు, లక్ష్మీపురం గ్రామం, నల్లగొండ జిల్లా**

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాము.. హార్వెస్టరుకు ఎకరాకు రూ.3000నుంచి 3500 చొప్పున అద్దె చెల్లించి పంట కోయించాము. పొలంలో బురద ఉంటే వాటి 4వీల్ యంత్రాలు , ట్రాక్ యజమానులు ఎకరానికి రూ.3వేలనుంచి రూ.3500 వరకు పైగా వసూలు చేస్తున్నారు. గతేడాది ఎకరా కోతకు రూ.2500 ఉండగా ఈ ఏడు రూ.1000 అదనంగా పెంచారు. దీనికితోడు ధాన్యాన్ని ట్రాక్టరులో పొలం నుంచి ఇంటికి తరలించడానికి ఒక్కో ట్రిప్పునకు రూ.1000 చొప్పున చెల్లించుస్తున్నాము.సాగు ఖర్చులు బాగా పెరిగినా ధాన్యం ధర మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి ఆదుకోవాలి.

## పర్యాటక కేంద్రంగా కందకుర్తి త్రివేణి సంగమం

ప్రజాజ్యోతి నిజామాబాద్, ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమాన్ని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతానని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. త్రివేణి సంగమం వద్ద వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య గోదావరికి హారతి ఇచ్చారు. అనంతరం ఆర్ ఎస్ ఎస్ వ్యవస్థాపకులు కేశవ బలిరాం హెడ్గే వార్ స్మృతి మందిరాన్ని సందర్శించారు. తెలంగాణ బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్తీక మాసంలో గంగా హారతి ఇవ్వడం తనకి ఎంతో ఆనందంగా ఉందన్నారు.



## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఏస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్బి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# అజరామరం శ్రీమన్నింబాచలం

- భక్తుల కొంగు బంగారం శ్రీ లక్ష్మీ నరసింహుడు
- 'దక్షిణ బద్రికి' బ్రహ్మోత్సవ శోభ కొనసాగుతున్న ఉత్సవాలు
- నేడు శ్రీవారి కల్యాణం

నవంబర్ 10 భీమ్ గల్ ప్రజాజ్యోతి: పచ్చని చెట్లు నల్లని కొండలు పక్షుల కిలకిల రాగాలు ప్రకృతి అందాల నడుమ రెండంతస్తుల కొండపై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహుడు ఉత్తర తెలంగాణలో ప్రఖ్యాతి గాంచి భక్తుల కొంగు బంగారంగా భక్తుల కోరికలు తీర్చే భక్తజన సంరక్షకుడుగా విరాజిల్లు తున్నాడు, భీంగల్ పట్టణానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయం దక్షిణ బద్రి గా పేరొంది లింబాద్రిగుట్ట గా పిలవబడుతోంది. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో స్వామివారికి ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త నంబి లింబాద్రి కుటుంబ సభ్యులు బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు అందులో భాగంగా నిర్వహించే కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఇట్టి బ్రహ్మోత్సవాలకు మన రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు .

### ఆలయ ప్రత్యేకత:

పచ్చని గుట్టల మధ్య రెండంతస్తుల గుట్ట ఈలింబాద్రిగుట్ట మొదటి అంతస్తుపైకి మెట్ల మార్గం, రహదారి మార్గం ఉన్నాయి. మొదటి అంతస్తులో శ్రీవారి మాడ వీధులు, కమలా పుష్కరిణి, కళ్యాణ మంటపం, రథం గుడి, అయోధ్య ఆంజనేయ స్వామి ఆలయం ఉంటాయి. రెండవ అంతస్తులో లోతైన రాతి గుహలో కొలువుదీరిన స్వామి వారి మూల విరాట్టు ఉంది. ఈ స్వామిని దర్శించుకోవడానికి ఇరుకైన గుహ మార్గం గుండా వెళ్లాలి. ఈ గుహ మార్గం ప్రవేశ ద్వారం వద్ద జోడు లింగాలు ఉంటాయి. గుహమార్గం ద్వారా వంగుని 2 50 మీటర్లు వెళితే రాతి గుహలతో ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన



గర్భాలయంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి మూల విరాట్టు, పక్కనే నరనారాయణుల (కృష్ణార్జునుల) విగ్రహాలు కనువిందు చేస్తాయి.

సాధారణంగా ఏ నరసింహ క్షేత్రంలో చూసినా స్వామి వారి విగ్రహం ఉగ్ర రూపంతో ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం తొడపైన లక్ష్మీదేవిని కూర్చోబెట్టుకుని శాంత రూపంలో దర్శనమిస్తాడు.

### ఆలయ చరిత్ర;;

శ్రీ లక్ష్మీ నరసింహుడి స్వయంభూ క్షేత్రాలలో ఇదొకటి. బ్రహ్మ దేవుడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ సమయంలో పార్వతి పాదాలను చూడడంతో కోపోద్రిక్తుడైన ముక్కంటి తన గోటితో బ్రహ్మ ఐదవ తలను తొలగించాడని పురాణం చెబుతుంది. దీంతో బ్రహ్మ ఇక్కడే తపమాచరించి శ్రీహరిని నరసింహుడిగా సాక్షాత్కరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. దీంతో లక్ష్మీసమేతుడుగా స్వామి వారు ఇక్కడే వెలియడం అరుదైన విషయమని చెబుతారు.

### దక్షిణ బద్రి

పవిత్ర బద్రీనాథ్ క్షేత్రం తర్వాత గర్భాలయంలో స్వామి వారి మూలవిరాట్టు పక్కన నరనారాయణుల విగ్రహాలు ఇక్కడ మాత్రమేఉన్నాయి. దీంతో ఈ క్షేత్రానికి దక్షిణ బద్రీనాథ్గా విశిష్టత వచ్చింది.

### జోడులింగాలు

పరమశివుడు తనకు సంప్రాప్తించిన బ్రహ్మహత్యా దోష నివారణకై తపమాచరించి దోష విముక్తుడై శ్రీవారి ఆజ్ఞచే ఈ క్షేత్రంలోనే జోడు లింగాల రూపాన వెలిసాడట. ఇందుకు ప్రతీకగా గర్భాలయ మార్గ ప్రవేశ ద్వారం వద్ద భక్తులకు జోడు లింగాలు దర్శనమిస్తాయి. యముడు ఈ క్షేత్రంలో బిల్వవృక్ష రూపంలో తపమాచరించి శాంతి పొందినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇంద్రుడు ఈ క్షేత్రంలో స్వామిని కమలాలతో పూజించి శాప విముక్తుడైనాడట.

### అయోధ్య హనుమాన్

శ్రీరాముని ఆజ్ఞతో కపి పుంగవుడైన హనుమంతుడు ఇక్కడకు వచ్చి తపమాచరించి నరసింహుని రూపంలో ఉన్న శ్రీరాముని దర్శించాడట. అందుకే కొండ దిగువ ప్రాంతంలో క్షేత్ర పాలకుడైన అయోధ్య హనుమాన్ ఆలయం కనిపిస్తుంది.

### కమలా పుష్కరిణి

ఇక్కడి పుష్కరిణికి కమలా పుష్కరిణిగా పేరు. సతీ విక్రయ దోషనివారణకై సత్య హరిశ్చంద్రుడు నరసింహుని సేవించి తరించాడట. నరనారాయణులు సన్నిధానంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారట. ధర్మరాజు ఈ క్షేత్రాన్ని దర్శించి కృతార్థుడైనట్లు, ప్రహ్లాదుడు తపమాచరించినట్లు పురాణకథనం.

### నేడు స్వామి వారి కల్యాణ మహోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని

### అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు

ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి కుటుంబ సభ్యులు కల్యాణ మహోత్సవాన్ని జరిపేందుకు ఆలయానికి రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నారు

### ఈ నెల 7 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

ఈ నెల 7 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ,ప్రారంభమయ్యాయి. నేడు శ్రీవారి కళ్యాణము,12న గరుడసేవ,13 కొండ ప్రదిక్షణము,14న డోలారోహణము,15 కార్తీక పౌర్ణమి రోజున రథోత్సవం జాతర,16 న చక్రతీర్థము, 17 న దేవతోధ్వాసనము, ధ్వజారహణము ,ఉద్వాసన,పుష్కరిణీ పై దోలోత్సవం,సాయంత్రం,శ్రీవారు గ్రామాలయానికి వెంచేయుట అశ్వ వాహనం పై గ్రామాలయమునకు ఊరేగింపు, సప్తవరున పూజతో ఉత్సవ సమాప్తి ఉంటుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబి లింబాద్రి తెలిపారు.

## తప్పిదాలకు తావులేకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- చిట్టాపూర్ లో పోలింగ్ బూత్, సమగ్ర సర్వే ప్రక్రియ పరిశీలన
- బాల్కొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, నవంబర్ 10 : ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలతో పాటు నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో సజావుగా సాగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా విభజిస్తూ, 175 ఇళ్లకు ఒక ఎన్యూమరేటర్ ను, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామన్నారు. సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

అంతకుముందు కలెక్టర్ చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇదివరకు నిర్వహించిన ఇంటింటి పరిశీలన సందర్భంగా గుర్తించిన కొత్త ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో చేర్చబడ్డాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని బీఎల్ఓ, సూపర్వైజర్లకు సూచించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మృతి చెందిన ఓటర్ల వివరాలు ఓటరు జాబితా నుండి తొలగింపు జరిగిందా లేదా అన్నది పరిశీలించుకోవాలని అన్నారు.

అనంతరం కలెక్టర్ బాల్కొండ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతు వారీగా ధాన్యం కొనుగోలు, బిల్లుల చెల్లింపుల వివరాలతో కూడిన రిజిస్టర్ ను పరిశీలించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసిన వివరాలతో కూడిన ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. వెంటదివెంట ఓపీఎంఎస్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సన్నధాన్యం, దొడ్డుధాన్యం వివరాలను ఆన్లైన్ నమోదు సందర్భంగా జాగ్రత్తగా నమోదు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, బాల్కొండ ఎంపీడీఓ విజయభాస్కర్, తహశీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కామారెడ్డి బ్యూరో, నవంబర్10 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు. పశ్య పద్మ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కౌన్సిల్ అధ్యక్షతన కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పద్మ మాట్లాడుతూ, గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ప్రజలకు ఇచ్చిన హామీలు నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేక నిరుపేదలు, నిరుపేద, రైతులు రైతుబంధు లేక అనేక ఇబ్బందులు పాలు పడుతున్నారని ఆమె అన్నారు. నూతన పెన్షన్లను వెంటనే ఇవ్వాలని పెంచిన నిత్యవసర ధరలను కేంద్ర ప్రభుత్వము తగ్గించాలన్నారు.నరేంద్ర మోడీ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారన్నారు. నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబాలకు రేషన్ బియ్యం ఒక్కరికి 9, కిలోలు ఇవ్వవలసిన బియ్యం ఉన్న ఆరు కిలోలు మాత్రమే ఇస్తున్నారని, దేశంలో 80 నుండి 90 శాతం. నిరుపేద కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని అర్థ ఆకలితో కాలాన్ని గడుపుతున్నారని ఆమె అన్నారు. బ్యాంకింగ్ రైల్వే రావాణ ప్రజలకు సంబంధించిన మార్గాలన్నీ ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్తున్నారని ఆమె అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని గ్రామ గ్రామాన జెండా ఎగురవేసి ప్రజలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తెలియజేస్తామని డిసెంబర్ 26వ తారీఖున కమ్యూనిస్టు పార్టీ 100 పూర్తి చేసుకుంటుందని, జిల్లాలో ప్రతి గ్రామంలో ఎర్ర జెండా ర్యాలీలు నిర్వహించాలని ఆమె అన్నారు. నల్లగొండలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని భారీ బహిరంగ సభ లక్షలాది మందితో నిర్వహిస్తామని ఆమె అన్నారు. 100 సంవత్సరాలు రాజకీయ పార్టీలు దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న లేకున్నా ఉన్న ఏకైక పార్టీ అది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్పోటు శక్తులకు ఖనిజ సంపద అప్ప చెప్పడం మానుకోవాలని,నిరుపేదలకు అందే విధంగా నిత్యవసర వస్తువులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, జిల్లా సహాయ కార్యదర్శులు పి బాలరాజ్, దుబాస్ రాములు, జిల్లా నాయకులు దేవయ్య,ఈశ్వర్, మల్లేష్, రాజమణి, పుష్పలత,శ్యామల, శంకర్, హనుమాన్లు, కృష్ణ,సాయిలు, జంపయ్య, రాజు ,ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ ఏ ఐ వై ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్లు అంకితభావంతో సర్వే పూర్తి చేయాలి

- సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.
- రెంజల్ లో సమగ్ర సర్వే ప్రక్రియ పరిశీలన.



రెంజల్ నవంబర్ 10(ప్రజాజ్యోతి ) రెంజల్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున సమగ్ర సర్వేను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని సేకరించాలని స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలతో పాటు రాష్ట్రం మొత్తం సజావుగా సాగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా విభజిస్తూ, 175 ఇళ్లకు ఒక ఎన్యూమరేటర్ ను, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామన్నారు. సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షుణ్ణంగా అవగాహన కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్,మాజీ జడ్పీటీసీ నాగభూషన్ రెడ్డి, జావీద్దోద్దీన్,సాయి రెడ్డి, సాయిబాబా గౌడ్, ధనుంజయ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న నిఘానేత్రం - ఎలా చిక్కేను సాక్ష్యం!

- పనిచేయని నిఘా నేత్రాలు
- ప్రధాన కూడళ్లు,రోడ్ల వెంట నిరుపయోగంగా ఉన్న వైనం..

నాగిరెడ్డిపేట్,నవంబర్10(ప్రజాజ్యోతి): మండలంలో రీలు.. నేరాల సంఖ్యను తగ్గించాలని ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల నిమ్మకుండిపోయాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలల్లో చాలా చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో ఆయా మండలాల్లోని ప్రజాప్రతినిధులు,వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల వ్యవస్థ పూర్తిగా మూలన పడడంతో ప్రజాప్రతినిధులు, కొందరు దాతలు చేసిన సహకారమంతా బూడిదలో పోసిన పన్నీరైంది. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీసు అధికారులు వల్లించినా ఆచరణ లో సరైన పర్యవేక్షణ లేక పోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది.

### మండల కేంద్రంలోనూ అంతంత మాత్రమే..

మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సంగతి అటుంచితే.. మండల కేంద్రంలో ఏర్పాటు చేసినవి కూడా అంతంత మాత్రంగానే పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది.మండల వ్యాప్తంగా 93 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొదట్లో బాగానే పని చేసినా వాటి పర్యవేక్షణకు నిధులు, ప్రత్యేక సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం చాలా గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. దీంతో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఎటువంటి సాక్షాలు లభించక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.మొత్తం 93 కెమెరాల కోసం రూ.లక్షల్లో విరాళాలను సేకరించారు. అయితే అందులో 10 కెమెరాలే పని చేస్తుండడం గమనార్హం కానీ అప్పట్లో నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయలేదన్న విమర్శలు కూడా అప్పట్లో వెలువడ్డాయి. అందువల్లే కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని,తక్కువ దూరంలోనే కెమెరాల్లో వీడియోలు నమోదు అవుతున్నట్లుగా గుర్తించారు. గ్రామాల్లోని కెమెరాలు పని చేయకపోయినా కనీసం మండల కేంద్రంలోనైనా నిఘా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సీసీ కెమెరాలున్నాయి.. కానీ పనిచేయవు!

మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.మరి కొన్ని గ్రామాల్లో అసలు సీసీ కెమెరాలే లేవు కొన్ని రోజుల క్రితం వ్యవసాయ బావుల దగ్గర, మోటార్ల దొంగతనం మరియు రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు ఇటీవలే మిట్ట మధ్యాహ్నం డబ్బులు దొంగతనాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే చివరికి పోలీసులు చాకచక్యంగా మోటార్ల దొంగతనం చేదించిన విషయం తెలిసినదే కానీ మిగతా వాటికి ఇప్పటివరకు జాడ లేదని అవే ఆ గ్రామాల్లో నిఘా నేత్రాలుంటే దొంగలను పట్టడం సులువుగా అవుతుండేమోనని ప్రజలు భావిస్తున్నారు.ప్రతి గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు ఉంటే నేర నియంత్రణ కొంతమేరకు అయినా తగ్గించవచ్చు అని పోలీసు శాఖ ఇటు ప్రజలు భావిస్తున్నారు కాలం చెల్లిన సీసీ కెమెరాలను మార్చి కొత్తవి అమర్చాలి. అధికారులు, పోలీసులు పట్టించుకుంటేనే ఇవన్నీ సాధ్యం. సీసీ కెమెరాల ఏర్పాటు వెనుక ఉన్న లక్ష్యం నెరవేరేదీ ఎప్పుడో వేచి చూడాలి?

### సిసి కెమెరాలను పునరుద్దరిస్తాం-మల్లారెడ్డి, ఎస్సై నాగిరెడ్డిపేట్

మండల పరిధిలో అక్కడక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదు వీటి నిర్వహణ, పునరుద్ధరణ కోసం ప్రయత్నం చేస్తాం. వ్యాపారస్తులు,ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వీటి



మరమ్మతు,నిర్వహణ అంశాలను చర్చిస్తాం. వీలైనంత త్వరగా సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేయిస్తాం.ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలని ఎస్సై మల్లారెడ్డి ప్రజలను కోరారు.దొంగతనాల పై ప్రత్యేక నిఘా ఉందని తెలిపారు.

## కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 10:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద ఆదివారం సలాబత్ పూర్ గ్రామానికి చెందిన సలావుద్దీన్ ఏర్పాటుచేసిన కేజీఎన్ ఫుడ్ కోర్ట్ ను నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టీ పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులను ప్రొప్రైటర్ సలావుద్దీన్ బొకే, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు ,జనరల్ సెక్రటరీ ప్రవీణ్ రెడ్డి ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ధన్ సింగ్ , సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, లక్ష్మణ్ నాయక్, మహమ్మద్ నగర్ మాజీ ఉపసర్పంచ్ ఫారుక్ రైలాపూర్ మాజీ సర్పంచ్ కుర్మా శేకులు, బీసీ సెల్ మండల ఆధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు స్వామి నాయి ధర్మసాగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవిందుపల్లి రాజు,నాయకులు ధన్ సింగ్ ,సందీప్ రెడ్డి,మొగుల గౌడ్, పర్వతాలు, నర్సింలు సలావుద్దీన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు ఉంటుంది


- ఒకప్పుడు రైతు ఎద్దులతో నాగలి తో దుక్కి దున్నేవాళ్లు
- దుక్కి మొదలుకొని రైతులు ఆధునిక యంత్రాలతో వ్యవసాయం సాగు చేస్తున్నారు
- కూలీల సంఖ్య తగ్గించుకొని ఆధునిక వ్యవసాయం ఎంతో మేలు అంటున్న రైతులు



**మనోహరాబాద్,నవంబర్ 10 ( ప్రజా జ్యోతి )** రైతు దుక్కి దున్నాలన ట్రాక్టర్ సహాయంతో కల్టివేటర్ రోటవేటర్ పరిపాలం సాగు కోసం కెజ్ విల్ సహాయంతో ఆధునిక యంత్రాలు రైతులు ఉపయోగిస్తున్నారు. దుక్కి దున్ని విత్తనం నాటి నుంచి ఆధునిక యంత్రాలతో పంట పొలాలను సాగు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే వరి పొలంను కెజ్ వెల్ తో బురద మయంగా మార్చి పొలంను ఆధునిక యంత్రం నాటు వేస్తున్నారు. వరి కోత కోసేందుకు ఆర్ వెస్టింగ్ మిషన్ యంత్రాలతో వరి కోతలు కోసి వడ్లను ఎండబెట్టి రైస్ మిల్లులకు ట్రాక్టర్ సహాయంతోతీసుకెళ్తారు.ఒకప్పుడు రైతు కూలీలతో చేయాల్సిన పని ఇప్పుడు ఆధునిక యంత్రాలతో కూలీలతో పని లేకుండా ఆధునిక యంత్రాలతో రైతుల తొందరగా పంటలు పండిస్తున్నారు. మొక్కజొన్నతో మొదలుకుంటే కంది చిన్న జొన్న వరి తదితర పంటలు రైతులు ఆధునిక యంత్రాల సహాయంతో పనిచేస్తున్నారు. సాగు చేసే పంటలకు పురుగు మందులు వేయాలన్న డ్రోన్ లో సహాయంతో పురుగు మందుల రసాయనాలు పంటచేళ్లలో వెదజల్లుతున్నారు. కూలీల సంఖ్య తగ్గించుకొని ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు రైతులు కూలీలతో పని చేయిస్తే నెల రోజులు కావలసిన పని ఐదు రోజుల్లోనే ఆధునిక యంత్రాలతో రైతులు పంటలు పండించుకుంటున్నారు.

## రైతు గర్జన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

* మండల, యువత అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సంతోష్ రావు




**కొల్చారం (ప్రజాజ్యోతి)** కొల్చారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం నాడు నర్సాపూర్ శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునితా లక్ష్మిరెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు తునుకు పల్లి సంతోష్ రావులు కృతజ్ఞతలు తెలిపారు.మండలానికి చెందిన రైతు సోదరులు, తాజా మాజీ ఎంపీపీ , జడ్పీటీసీ , మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్ లు భారాస నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల రైతు సోదరులకు భారాస పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అదిష్టానం ఏ పిలుపునిచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.

## పేదింటి వధువుకు జై భీమ్ యూత్ అండ

**జగదేవపూర్:నవంబర్10(ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన జగదేవపూర్ కు చెందిన తుర్కపల్లి కనకయ్య కూతురి పెళ్లి సందర్భంగా జై భీమ్ యూత్ కమిటీ సభ్యులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ,కమిటీ ఆధ్వర్యంలో డ్రెస్సింగ్ టేబుల్ ని కమిటీ సభ్యులు బహుమతిగా అందజేశారు. జై భీమ్ నగర్ లో ప్రతి ఆడబిడ్డకు కమిటీ గుర్తుగా గత కొన్ని సంవత్సరాలుగా డ్రెస్సింగ్ టేబుల్ ని గుర్తుగా అందజేస్తున్నమని కమిటీ సభ్యులు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మచ్చ హరీష్, గౌరవ అధ్యక్షులు మచ్చ మహేష్ కుమార్, గడ్డం కనకయ్య, ఉప అధ్యక్షులు తూర్కపల్లి అరుణ్, కోశాధికారి దినేష్, మచ్చ గణేష్, డప్పు సాయి, మచ్చ ఆకాష్, కొమ్ము చెక్రి,డప్పు పరమేష్, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

* పదేళ్ల పాలనలో మీరు చేసిందేమిటి
* నిధులు నియామకాల కోసం ఉద్యమం
* స్వరాష్ట్రం లో కల్వకుంట్ల ఆస్తులు పెంచుకున్నారు.
* పేదల అభ్యునతి కోసం కాంగ్రెస్ కృషి
* జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి ఏం ఒరగాబెట్టావు
* మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



**కొల్చారం ( ప్రజాజ్యోతి)** మండల కేంద్రం కొల్చారంలో జరిగిన రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు సి ఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా విలేఖర్ల సమావేశం లో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు.నిధులు నీళ్లు నియమాకాలపై మొదలైన ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమం లో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు.ఏనాడు నిధుల, నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం గాని ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేదని వ్యాఖ్యనించారు. అధినేత్రి తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈరోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని హోదాలు గాని ఆస్తులు గాని ఎక్కడివని నేను ప్రశ్నిస్తున్నా.ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి నర్సాపూర్ అసెంబ్లీకి మీరు ఒరగా బెట్టిందేమిలేదని విమర్శించారు.నీ ముసలి కన్నీరుకి ఏ రైతు, నిరుద్యోగి, తెలంగాణ మేధావులు కానీ తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్లు అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేసావని మేము అడుగుతున్నాం.ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనాపూర్ ఆయకట్టుకు 100 కోట్లు వెచ్చించి తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్ల రూపాయలు ఏమైయ్యాయని అడుగుతూన్నాం.అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో బహిర్గతం చేయాలనీ కోరుతున్నాం. మీరు కొల్చారం వచ్చి ఉన్నయి లేనట్లు లేనిది ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు సృష్టించి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయ మాటలు చెప్పి మీ కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఒకటి మాత్రం గుర్తు పెట్టుకొండి ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి నాటి కాంగ్రెస్ పార్టీ లో మంత్రి హోదాలో పర్యటన చేస్తూ కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అప్పుడే విస్మరిచారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదే సునీత లక్ష్మిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి. స్థానికంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులను తాలూకా నాయకులను అందరినీ పక్కన పెట్టి మీరు ప్రజల కోసం అభివృద్ధి కోసమే మాయ మాటలు చెప్పి పార్టీపిరాయించి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.బి ఆర్ ఎస్ లో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయి ముందుగా ఉన్న ఉద్యమ నాయకులను విస్మరించడం ఎంత వరకు సబబని నేను మిమ్మల్ని అడుగుతున్నాను.మలిదశ ఉద్యమంలో కొల్చారం మండలంలో ఎంతో మంది మేధావులు నాయకులు ఉద్యోగ స్తులు ఉద్యమంలో పాల్గొన్నారు.అలాంటి వ్యక్తులు మీరు చేపట్టిన రైతు దీక్షలో ఉన్నారా అని ప్రశ్నించారు.మీ 10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టిందేం లేదు ఒక డబుల్ బెడ్ రూమ్, దళితునికి దళిత బంద్ ఇచ్చింది లేదు మండల కేంద్రానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచింది కూడా లేదన్నారు .దయచేసి మీ కళ్ళబొల్లి మాటలు మాట్లాడడం మానుకొని కొల్చారం మండల అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే కు సూచించారు. అధికారంలో ఉన్న లేకున్నా ఒకే నినాదం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కొల్చారం మండలం పై ప్రత్యేక దృష్టిసారించి గడిచిన ఎనిమిది నెలల కాలంలో స్థానిక నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలోరెండు కోట్ల రూపాయల వరకు నిధులు తెచ్చి పలు గ్రామాల్లో అభివృద్ధికి సహకరించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కొంతమంది స్థానిక నాయకులు కనీసం వాళ్ళు గ్రామాల్లో వార్డ్ మెంబర్ స్థాయి కూడా లేని వాళ్ళు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణ చేస్తున్నారు . వారికి ఒకటే సూచన చేస్తున్న దమ్ము ధైర్యం ఉంటే మీరు మీ గ్రామాలలో మీ స్థానిక నాయకత్వాన్ని బలపరుచుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి అనే స్థాయిని మరచి విమర్శలు చేసే నైతిక హక్కు మీకు లేదన్నారు.లేనిపోని ఆరోపణ చేసి ఉన్నది లేనట్లు సృష్టిస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గడిచిన 8 నెలల కాలంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచె దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్యారెంటీ లపై ప్రజలకు అబద్దాలు చెప్పడం మీకు న్యాయం కాదని తెలియజేశారు.గత తొమ్మిదేళ్ల అధికారంలో వుండి మీరు రెండు సార్లు రుణమాఫీ,డబుల్ బెడ్ రూమ్ అని గదె నెక్కారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నైనా కొల్చారం మండలంలోనైనా ఎక్కడైనా డబుల్ డబుల్ బెడ్ రూమ్. ఇచ్చినట్టు మరొక రైతుకు 100% రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తారా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేకు ఒకటే సూచన చేయదలుచుకున్నాము గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మంత్రి హోదాలో పనిచేసి ఈరోజు నిజమైన తెలంగాణ ఉద్యమ నాయకులను బొందపెట్టి వాళ్ళ సమాధులపై కుర్చీ వేసుకొని కూర్చుని ఈరోజు కొల్చారం మండల కాంగ్రెస్ కేంద్రంలో మీ మాయ మాటలు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారు. దీన్ని నర్సాపూర్ నియోజక ప్రజలకు గమనిస్తూనే ఉన్నారు. ఎందుకంటే మీ రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీలాంటి కన్నతల్లి పార్టీని విమర్శిస్తున్నారు .అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం..

అయినా సరే ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధి విషయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో ముందుకు పోతూ గడిచిన తొమ్మిది నెల కాలంలో కూడా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కూడా 99 శాతం అమలు చేసే దిశగా అమలుపరుస్తూ ఇక ముందు ఇచ్చిన ఆరు హామీలను సంపూర్ణంగా అమలు చేసే సత్తా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే ఉందని చాటి చెప్పిన ఏకైక వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు. మీ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు చేయలేక పోతున్నామని మీకు గుర్తుకు రాలేదా. ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చకుండా తొమ్మిదిళ్లు అధికార దాహంలో వేలకోట్ల అప్పులు తెలంగాణపై రుద్ది మీ కుటుంబ ఆస్తులు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెంచుకొని మీ కుటుంబ ఆస్తులను కాపాడుకోవడానికి కొంతమంది పార్టీ మారి పార్టీలో గెలిచి ఈరోజు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకొని అభివృద్ధికి సహకరించలన్నారు.ముఖ్యమంత్రిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా వదలమని తెలంగాణ కాంగ్రెస్ వాదిగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, కొల్చారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం, డాక్టర్ బాలరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్, పట్లూరి అనిల్ కుమార్, వరిగుంతం మాజీ సర్పంచ్ శ్రీకాంత్ .స్వామి అప్పాజీపల్లి జీ గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల లో దళితులకు చేసిందేమిటి?

* మండలంలో మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ లు ఎక్కడ...?
* ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు హరీష్ రావు మానుకోవాలి
* ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** 10 ఏళ్ల పాలనలో కొల్చారం మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించారు. శనివారం నాడుజరిగిన కొల్చారం రైతు గర్జన సభలో, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రుణ మాఫీ, రైతు భరోసా రాలేదు అని మాట్లాడిన సందర్భంగా ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరెల్లి అనిల్ మాట్లాడుతూ ,రుణమాఫీ ఖచ్చితంగా అవుతుంది, రైతు భరోసా డిసెంబర్ లోపు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చిందో నెరవేరస్తుందని ధీమా వ్యక్తం చేశారు,కానీ గత 10 సంవత్సరాల కాలంలో మండలంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ , మూడెకరాల భూమి ఎక్కడైనా వచ్చిందో చెప్పాలని వారు హరీష్ రావుకు సవాల్ విసిరారు.కొల్చారం మండలంలో ఉన్నటువంటి దళితులను దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్, మూడెకరాల భూమి అని మోసం చేసి వాళ్ళ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన నాటి జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్ రావు ఏ మొఖం, పెట్టుకొని కొల్చారంకు వచ్చారో తెలుపాలని ప్రశ్నించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, ధర్నాలు రాస్తారోకోలు, జైలు పాలు మరియు ప్రాణ త్యాగాలకు లెక్కచేయకుండా సెల్ టవర్ ఏక్కి జై తెలంగాణ అని నినదించినటువంటి ఉద్యమకారులకు మీరు ఏమి ఇచ్చి రుణం తీర్చుకున్నారో తెలిపాలన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ మానుకోవాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ విజయం తథ్యం నాందేడ్ ప్రచారంలో మోహినొద్దీన్



**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి)** జాతీయ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇందుకుగాను తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్ నేతృత్వంలో నాందేడ్ లో ఈ నెల 20 న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సౌత్ కానిస్టేన్సీ అభ్యర్థి మోహన్ అంబాడే తరపున ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలకు దోహదపడే విదంగా పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ పక్షాన ఎన్నికల మేనిఫెస్టో ను వివరిస్తు ప్రజల నాడిని పసిగడుతూ వెను వెంటనే సమాచారం ను అభ్యర్థి కి చేరవేస్తున్నట్టు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో అలాగే భూత్ కమిటీ అధ్యక్షుల సమావేశములో నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంతరావు చౌవన్ తొ కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ ముమ్మర ప్రచారం నిర్వహించారు.కచ్చితంగా అభ్యర్థుల గెలుపు కాయమని అయన దిమా వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎన్ఎంఆర్ ట్రస్ట్ ముందుంటుంది

* టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ సాల్మన్ రాజ్
* రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రోత్సాహం

**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి )** పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎన్ఎంఆర్ ట్రస్ట్ ముందుంటుందని టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ సాల్మన్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు పాపన్నపేట మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాల ల్లో చదువుతూ జిల్లా స్థాయి పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మహమ్మద్ అహ్మద్ మిలాద్, సాయి చరణ్ లను సన్మానించి ఎన్ఎంఆర్ ట్రస్ట్ తరుపన నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్బంగా సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ప్రతిభ గల గ్రామీణ క్రీడాకారుల ను ప్రోత్సహించేందుకు ఎన్ఎంఆర్ ట్రస్ట్ సిద్ధంగా ఉందన్నారు. వారికి అవసరమయ్యే స్పోర్ట్స్ పరికరాలు ఇచ్చేం దుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేలా హైదరాబాద్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందన్నారు.గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సందర్బంగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అన్నారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్ బహుకరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచ ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇస్మాయిల్, కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, పాషా, చందర్ ,నర్సింలు తో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు



**ఇప్పటివరకు.18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**
**మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి**
**రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు**

**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. , జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి)** ఎన్యూమరేటర్లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు గణకులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రధమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా నిర్వహించాలన్నారు.ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే సాయంత్రం ఐదు గంటలకు గూగుల్ షీట్ లో అప్లోడ్ ప్రారంభించాలని సాయంత్రం 6 గంటలకు పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి అందాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న

### హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపక

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రము లోని వైష్ణవ క్షేత్రాలలో







ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన అనంతగిరి అనంత పద్మ నాభ స్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమపక దర్శించుకున్నారు. ముందుగా జిల్లాలో అనంతగిరి హరిత రిసార్ట్ కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి కి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి లు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ శాఖ వారిచే గౌరవ వందనం స్వీకరించారు. అదేవిదంగా మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్యదేవస్థానం ఇ ఓ, ఆలయ అర్చకుల చేత పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదర్శన నిర్వహించి అనంత పద్మనాభ స్వామికి తులసి దళ సేవలు, అర్చనలు నిర్వహించారు. వేదపండితులచే వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆగనూర్ శ్రీనివాస్, ఆలయ ఇ ఓ నరేందర్, ప్రధాన అర్చకులు శేష గిరి, పద్మ నాభం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 10(ప్రజా జ్యోతి): జిల్లాలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. ఆదివారం వికారాబాద్ మండలం



నారాయణపూర్ గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు అందించి ప్రజలతో మాట్లాడారు. సమగ్ర సర్వే తో అసలైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఆదనపు కలెక్టర్ సుధీర్, వికారాబాద్ మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మీ పూజ

ధారూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి)

జై భవాని హోటల్,ఫుడ్ సెంటర్ యజమాని మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు చిట్టిమిల్ల గణేష్ ఆదివారం నాడు తన హోటల్ లో లక్ష్మి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ప్రముఖులు రాజకీయ నాయకులు మేధావులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి,మొగులప్ప.గ్రామ మాజీ సర్పంచ్ అనంతయ్య,బిఆర్ఎస్ పార్టీ



సీనియర్ నాయకులు శివకుమార్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రమేష్, శ్రీనివాస్,రవీందర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

నందిగామ, నవంబర్ 10(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట కొత్తూరు నందిగామ మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన 100 శాతం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి 100 శాతం రాయితీపై చేప పిల్లలను చెరువులు, కుంటలలో విడుదల చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ఆయా చెరువుల్లో పోసిన చేప పిల్లల ఎదుగుదలకు మత్స్యకారులు కృషి చేయాలని కోరారు. మత్స్యకారులకు చేపల వేటతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రతి నియోజకవర్గంలో లక్షలాది చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను వంచిస్తున్న కాంగ్రెస్ సర్కార్ - జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి:

### వడ్లు కొనుగోళ్లు వెంటనే ప్రారంభించకుంటే యుద్ధమే

### శేరిగూడ , మల్ శెట్టిగూడ కల్లాలలో రైతులను కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఇబ్రహీంపట్నం,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): అన్నదాతలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా రైతులను వంచింస్తున్నదని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , బీఆర్ఎస్ నాయకులతో కలిసి శేరిగూడ , మల్ శెట్టిగూడ గ్రామాలలో పర్యటించి వ్యవసాయ కల్లాలవద్ద రైతులతో మాట్లాడారు. కోతలు మొదలై ఇరవై రోజులు దాటినా కల్లాలవద్దే పడిగాపులు కాస్తున్న రైతులతో వారి ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇరవై రోజులుగా వడ్ల కుప్పల వద్ద ఎండకు ఎండి , వానకు తడుస్తూ రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను బీఆర్ఎస్ బృందానికి వివరించారు. ఐదు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలు తెరిచినా , ఎప్పటినుండి కొంటారో చెప్పేవారు కూడా అక్కడ దిక్కులేరని వారు వాపోయారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంచిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనికి ప్రణాళిక , ముందుచూపు ఉండేదని కాంగ్రెస్ కు ఆపని చేతకావడం లేదని చెప్పారు. సీజన్ కు ముందే ఎరువులు , విత్తనాలు సిద్ధం చేసుకోవడం , కోతలకు ముందే కొనుగోలు ప్రణాళికలు తయారు



చేసుకోవడం తెలియక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పాలకులకు సంపాదన , దందాలమీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ పేరిట 22 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీచేసి , 64 లక్షల మంది రైతులకు పదహారున్నర వేల కోట్లు రైతుబంధు డబ్బులు నిస్సిగ్గుగా ఎగ్గొట్టారని దుయ్యబట్టారు. కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు , రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తామన్న మాటలు రేవంత్ సర్కార్ మరిచిపోయిందన్నారు. అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు మాట మార్చారని దెప్పిపొడిచారు. జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపీకృష్ణకు ఫోన్ చేసి రైతుల కష్టాలను ఆయన వివరించారు. ఇన్ని రోజులైనా ఒక్క గింజ కూడా కొనకపోవడమేమిటని ఆయన ప్రశ్నించారు.

సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. లేనట్లయితే రైతులతో బీఆర్ఎస్ చేపట్టే ఉద్యమానికి ప్రభుత్వమే భాద్యత వహించవలసి ఉంటుందని మంచిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి , మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి , రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి , సొసైటీ మాజీ వైస్ ఛైర్మెన్ క్యామ శంకర్ , మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్ , మాజీ సర్పంచులు మల్లేష్ యాదవ్ , కాలె గణేష్ , మున్సిపల్ కౌన్సిలర్ సంధ్య దయాకర్ , రైతు నాయకులు వీరారెడ్డి , మహేందర్ , సురేందర్ , శ్రీశైలం , మైసయ్య , సుదర్శన్ రెడ్డి , నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్లాలి

### -తాండూర్ లో అడిషనల్ కోర్టు భవనం ప్రారంభించిన

### -రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమాపక

తాండూర్ నవంబర్ 10 ప్రజా జ్యోతి :- కోర్టు పరిధిలోని వివిధ కేసుల పరిష్కారం కోసము తగు చర్యలు తీసుకోవాలని హై కోర్టు న్యాయ మూర్తి నగేష్ భీమాపక సూచించారు.ఆదివారం రోజు వికారాబాద్ జిల్లా తాండూర్ మునిషిప్ కోర్టు ఆవరణలో అడిషనల్ కోర్టు భవనంతో పాటు బార్ అసోసియేషన్ రూమ్ ను అయన ప్రారంభించారు.ఈ సందర్బంగా పట్టణ శివారులోని వినాయక కన్వెర్షన్ ఫంక్షన్ హాలు నందు తాండూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో





ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమాపక జ్యోతి ప్రజల్వన చేశారు. అనంతరం కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు చేసిన స్వాగత నృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం, సమన్యాయం చేసేందుకు న్యాయవాదులు ఓపిక, సహనంతో ఉండి వృత్తి కి మరింతగా గౌరవం తేవాలన్నారు. తాండూర్ మున్సిపల్ కోర్టుకు పూర్తిస్థాయి న్యాయమూర్తిని నియమించాలని బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కోరడంతో సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి త్వరలోనే నియమిస్తామని హామీ ఇచ్చారు. తన అనుభవం లో జరిగిన ఒక సంఘటన ను గుర్తు చేస్తూ ఒక కేసు పరిష్కార విషయం లో చాలా సార్లు వాయి దాలు వేయడం వలన అట్టి వ్యక్తులు వృధాప్యంలోకి వచ్చారని గుర్తు చేశారు. అలాకాకుండా వచ్చినటు వంటి ప్రతి కేసును వాయి



దాలు వేయకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను న్యాయమూర్తి అభినందించారు. సమావేశంలో జిల్లా న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అడిషనల్ సెషన్స్ న్యాయమూర్తి చంద్ర కిషోర్, సెక్రటరీ లీగల్ సర్వీస్ అథారిటీ సీతల్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి శివలీల తాండూర్, బార్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే లో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): శేర్లింగంపల్లి జోన్లో వివిధ ప్రాంతాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లొ కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు మరియు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు.జోన్ పరిధి లోని నల్లగండ్ల, డోన్స్ కాలనీ, చందానగర్, శాంతినగర్ ప్రాంతాలలో మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ మయాంక్ మిట్టల్ ఐఏఎస్,సర్కిల్ డిప్యూటీ కమీషనర్

పి. మోహన్ రెడ్డి,ముకుంద రెడ్డి,ఇతర ఆఫీస్ సిబ్బంది పర్యటించారు అలాగే మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్, సూపర్వైజర్స్ ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ మాట్లాడుతూ.. ఈ కుటుంబ సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులము వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకం లో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది.జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన్ వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో



డిప్యూటీ కమిషనర్లు, ముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి ,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉష ఇతర అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి...

### బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ల సూచించారు. ఆదివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్ లోని సమస్యలను జరుగుతున్న అభివృధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. కార్పొరేటర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా నిధులు ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి ఆయా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అధికార ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉ ండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, సభిహా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు , తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్

చేవెళ్ల నవంబర్ 10(ప్రజా జ్యోతి):

చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం సింగాపురం గ్రామంలో శ్రీ





ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థించానన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు జ్యోతి భీమ్ భరత్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు రమ్యశ్రీ, పుష్పక్క, నసిరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయానికి లక్ష రూపాయల విరాళం అందజేసి భక్తిని చాటుకున్నమరి పుప్పాల అజయ్ కుమార్

కూకట్ పల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) :

ప్రతి సంవత్సరం ఒక ఆలయానికి తన వంతు బాధ్యతగా పుప్పాల అజయ్ కుమార్ విరాళాన్ని అందిస్తూ తన భక్తి భావాన్ని, ఔదార్యాన్ని



చాటుకుంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో అన్నదానం కోసం సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ రూ.1 లక్ష రూపాయలు విరాళంగా అందించి భక్తి ని చాటుకున్నారు. ఈ మేరకు శివుడు, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఇ.ఓ బాపిరెడ్డి, సుబ్బయ్య, పుప్పాల జ్యోతి రాణి, దత్త ప్రసన్న, దత్తా నాగచంద్రిక, చలపతి పాల్గొన్నారు.

## అతితక్కువ ఖర్చుతో గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందించేందుకు కృషి చేయాలి.

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

కూకట్ పల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద




నగర్ కాలనీలో బందారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళి మనుగడకు ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు వచ్చాయని, గుండె పోటుకు చాలా మంది గురికావడం పెద్దవాళ్ళకే కాకుండా తక్కువ వయస్సు ఉన్న వాళ్ళకి కూడా గుండెకు సంబంధించిన వ్యాధులు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ మేరకు బందారు హాస్పిటల్ వారు ఇక్కడ గుండెకు సంబంధించిన డాక్టర్ కావడం వల్ల ఇక్కడ ప్రారంభించినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమర్షియల్ కాకుండా పేషెంట్స్ కు వీలైనంత తక్కువ ఖర్చులతో వైద్యసేవలు చేసే విధంగా ఉండాలని కోరారు.

## సర్వే వల్ల నష్టం లేదు... అవన్నీ పుకార్లే :ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ :నవంబర్ 10:( ప్రజా జ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే వల్ల ఎటువంటి నష్టం లేదని కొంతమంది పనిగట్టుకుని పుకార్లు చేస్తున్నారని అవి నమ్మాల్సిన పనిలేదని



అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. ఆదివారం అన్నపురెడ్డిపల్లి లో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియనుఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఇటువంటి సర్వేలు జరుగుతూనే ఉంటాయని ఎప్పుడూ ఎటువంటి ఇబ్బంది కలగని సర్వేల కోసం ఇప్పుడు పనిగట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎన్యుమరేటర్లు సమాచారం సేకరించేటప్పుడు మీరు చెప్పిన విషయాల్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని భయపడాల్సిన అవసరం లేదని ఆయన నొక్కి వక్కాణించారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకారం అందించాలని కోరారు.

## నేడు ప్రజావాణి

**- అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్**

పాల్వంచ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :



సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రైతులకు న్యాయం

**దళారులను నమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే జారే**

చంద్రుగొండ, నవంబర్ 10,( ప్రజా జ్యోతి): ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని రైతులు అమ్మాలని దళారులు నమ్మి మోసపోవద్దని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఆదివారం అన్నపురెడ్డిపల్లి లో గుంపెన గ్రామంలో



జిసిసి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు దేనని ఆయన అన్నారు. తరుగు విషయంలో తేమ శాతం విషయంలో రైతులకు నష్టం జరగకుండా పారదర్శకంగా కొనుగోలు జరపాలన్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించటంతో పాటు వెంటనే ధాన్యానికి చెలింపులు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్ రావు, వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పరస వెంకట్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాటంనేని రమేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం మామిళ్లగూడెం నందు అడ్వకేట్ కాటంనేని రమేష్ కుమార్తె మరియు గొంది శివ శంకర్ రావు కుమారుడు ఫణి రామ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం జరగగా ఈ వేడుకలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మోరంపూడి ప్రసాద్ రావు, వట్టికొండ పాపారావు, జాగర్లమూడి రమేష్, మల్లెంపాటి రంజిత్, తన్నీరు రాము, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఇల్లందులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్

ఇల్లందు, నవంబర్ 10, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఆదివారం డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), డైరెక్టర్ (పా) జి.వెంకటేశ్వర రెడ్డి



విస్తృతంగా పర్యటించారు. ఇల్లందు ఏరియాలోని కెఓసి, జెకె ఓసిలో జరుగుతున్న పనుల వివరాలను ఏరియా జియం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులు, రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, అంతే కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలన్నారు. నూతన జేకే ఉపరితల గని ప్రారంభించబడే స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా గనులు, విభాగాల అధిపతులతో నూతన జెకె ఓసి పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జేకే ఉపరితల గనికి సంబందించి మొదటి దశ అనుమతులు వచ్చాయని, తదుపరి



అనుమతుల కోసం చేయాల్సిన పనుల వివరాలను అధికారులకు తెలియజేస్తూ తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జియం (సిపిపి) ఎ.మనోహర్, జియం (పిపి) కె. సాయిబాబు, జియం (హెచ్.ఆర్.డి ) ఇ. కృష్ణయ్య, యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణ మోహన్, రామస్వామి, డిజియం (పిపి) మధర్, డిజియం (పర్సనల్) మోహన్ రావు, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, డిజియం (సివిల్) రవికుమార్, మేనేజర్ లు సౌరబ్ సుమన్, పూర్ణ చందర్, అధికారులు నాగరాజు నాయక్, దిలీప్ కుమార్, మహేష్, అంజి రెడ్డి, శివకుమార్, యాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సీపీఐ వందేళ్ల ఉత్సవాలు జరుపుకుందాం

**- సభ్యత్వ లక్ష్యాలను పరిపూర్తి చేయాలి**

**- పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

పాల్వంచ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :
డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో వాడవాడలా వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా



జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో పట్టణ కౌన్సిల్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. ఇటీవల పాల్వంచలో పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో పలు అజెండా అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజలకు చేస్తున్న సేవలు, కూనంనేని నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇటీవల వందల సంఖ్యలో పార్టీలో చేరారని, వీరికి ప్రాథమిక సభ్యత్వం అందించి పార్టీ శిక్షణాతరగతులు నిర్వహించాలన్నారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇట్టి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండ్ అస్లం, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్ర చారి, మన్యం వెంకన్న, ఉప్పుశెట్టి సునీల్, కుర్రు రమేష్, శెట్టి చెరలు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, కసర్ల రామారావు, ఎస్ కె రెహమాన్, కరీం, గోపి, వెంకన్న, సంఘమిత్ర, రాకేష్, శంకర్, బిక్కులాల్, జ్యోతుల రమేష్, శంకర్, రవి, జిలాని, కుమార్, సత్యనారయణ, ఆదినారాయణ, ఎస్ కె లాల్ పాషా, రంజిత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా జాతీయ నృత్య పోటీలు

**- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థులు హాజరు**

పాల్వంచ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీ సీతారామ కళ్యాణ మండపంలో ఆదివారం భద్ర శైల







జాతీయ నృత్య పోటీలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి వచ్చి చిన్నారుల చేత ప్రదర్శనలు ఇప్పించారు. స్థానిక సంతోషిని నాట్య నిలయం వ్యవస్థాపకులు రమాదేవి రామ్ నిర్వహించిన ఈ పోటీల్లో 90 మంది విద్యార్థినీలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సుమారు 300 మంది ఈ నృత్యాలను తిలకించారు. జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ గ్రూప్ విభాగాల్లో శాస్త్రీయ నృత్య ప్రదర్శన, కూచిపూడి నృత్య ప్రదర్శనలను నిర్వహించారు. ఉమ్మడి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని కడప, అనంతపురం, గుంటూరు, వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, సత్తుపల్లి, భద్రాచలం లతోపాటు పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థినిలు వారి తల్లిదండ్రులతో సీతారామ కళ్యాణ మండపం కళకళలాడింది. తొలి సారిగా నిర్వహించిన ఈ నృత్య ప్రదర్శనలు విజయవంతం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

పాల్వంచ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) :
ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సర్వే ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరిగూడెం 11వ వార్డులో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో భాగంగా ఈ నెల 6నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివారం రెండవ రోజు సర్వే ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను



గొప్యంగా ఉంచాలన్నారు. నమోదు చేసిన వివరాలను ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన కేంద్రాలలో డేటా ఎంట్రీ సిబ్బంది ద్వారా ఎటువంటి పొరపాటు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయించాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డాక్యుమెంట్లు పోయినవి

రఘునాధపాలెం ప్రజా జ్యోతి:
ఖమ్మం రఘునాధపాలెం మండలం జాన్ పహాడ్ తండా నేను, ఏలేటి వెంకట్ రెడ్డి, కుమారుడిని గ్రేస్ రెడ్డి అనగా మా నాన్న వెంకట్ రెడ్డి, ఖమ్మం రూరల్ మా గ్రామం జాన్ పహాడ్ తండా ఇం.నెం. 3-158 మా నాన్న గారైన వెంకట్ రెడ్డి దస్తావేజు సర్వేనెంబర్.316/1, (32) గల విస్తీర్ణం : 200-00 చదరపు గజములు కలిగిన,చేతిసంచి ఖమ్మం, రామన్నపేట కామంచికల్ మధ్య మార్గాన వెళుతుండగా పొరపాటున క్రింద జారి పడిపోయినది. అట్టి చేతిసంచి ఎంత వెతికినా దొరకలేదు. కావున, పైన తెలిపిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే ఈ క్రింది ఫోన్ నెంబర్కు తెలియజేయగలరు. ఖమ్మం మయూర్ సెంటర్..96422 77079

## హామీలను వెంటనే అమలు చేయాలి

**సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఉత్సాహపూరితంగా సిపిఎం వన్ టౌన్ మహాసభలు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఉన్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు






కామ్రేడ్ వ%శీ%జాకు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. జాతీయ కార్యదర్శి చిత్రపటానికి నున్న నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం షేక్ బేగం, చిన్న శ్రీనివాస్, కురపాటి శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య తేవడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి ఏం ఏ జబ్బర్ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అఫ్రోజ్ సమిన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ%శీ% వెంకటేశ్వర రావు, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, తిరుపతి రావు, యర్రా శ్రీనివాస్, మీరా సాహెబ్, విష్ణు వర్ధన్, బషీరుద్దీన్, ఉపేందర్, నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు, ఏఎస్ కుమార్, యాదగిరి, గట్టగిరి, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
సిపిఎం వన్ టౌన్ కార్యదర్శిగా షేక్, నాగుల మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 22 మందితో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు.

## బంజారా వన సమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే: మట్టా

**బంజారాలకు అండగా ఉంటాను.. త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా**

సత్తుపల్లి నవంబర్ 10 ప్రజా జ్యోతి.
పట్టణ పరిధిలోని బంజారా సంఘం,వన సమారాధన కార్యక్రమాన్ని మండల పరిధిలోని కిస్టారం గ్రామంలో గల సత్తేమ్మ గుడి వద్ద





ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. బంజారాల ఆధ్వర్యంలో సంత సేవాలాల్ మహారాజ్ స్వామి కి నైవేద్యం పెట్టినారు. ఈ సందర్భంగా బంజారా లు అందరూ వారి వేషధారణ ధరించుకొని, తలపాగా పెట్టుకొని, ఎమ్మెల్యే దంపతులకు తల పాగా పెట్టి,సంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని, ఆటపాటలతో బంజారాలను ఆనందింపజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బంజారాల కోసం కమ్యూనిటీ హాల్ ప్రపోజల్ పెట్టానని,త్వరలో మీకు శంకుస్థాపన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ ఇబ్బందులు వున్న నన్ను సంప్రదించవచ్చుని,ప్రజా సేవ కోసమే,మీరు నన్ను గెలిపించుకున్నారు కాబట్టి మీ సమస్యలు ఏమీవున్న తీర్చగలను అని అందరికీ మనోధైర్యాన్ని కల్పించారు. అందరూ ఇలా వన సమారాధన ఏర్పాటు చేసుకొని,సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ఎంత ఆనందమని, అందరూ ఒకచోట కూర్చుని ఉంటే సమస్యలు కూడా తీరుతాయని,ఆనందం చెప్పలేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరుకుల్ల అప్పారావు,చల్లారి వెంకటేశ్వరరావు,గుగులోతు రామకృష్ణ,ధారావత్ నాగరాజు,బోడ రమేష్, వీరన్న,రోశయ్య, బద్రు నాయక్,బానోతు శ్రీను రాందాస్,బోడ హెమ్లా మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## లయన్ తెప్ప శ్రీనుకు అప్రిసియేషన్ పిన్ అవార్డు

నాగర్ కర్నూల్,నవంబర్ 10 (ప్రజా జ్యోతి)

సికింద్రాబాద్ లోని లయన్స్ భవన్లో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%ూ% క్లబ్ కౌన్సిల్ సమావేశంలో లయన్స్ క్లబ్ వేదికగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ లైనిజంలో అనేక మంది యువతను ప్రోత్సహించి వారిని లైనిజంలో చేర్చి వారి ద్వారా నిరుపేద విద్యార్థులకు మరియు నిరుపేద ప్రజలకు



విద్యావైద్య మేఘా క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు మారుమూల గ్రామాలలో పేదలకు నిత్యావసర సరుకులు,12 లయన్స్ క్లబ్బుల సహాయంతో సమాజ సేవలు చేయుస్తూ సేవలకు నిలువెత్తు నిదర్శనంగా లయన్స్ క్లబ్బులను తయారు చేస్తున్నందుకుగాను లయన్స్ ఇంటర్నేషనల్ 320%ూ% గుర్తించి రీజియన్ చైర్ పర్సన్ లయన్ తెప్ప శ్రీను కు ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ జి. బాబురావు, పి ఎం జె ఎఫ్ చేతులమీదుగా ఇంటర్నేషనల్ అప్రిసియేషన్ పిన్ ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కోటేశ్వరరావు,లయన్ డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డి,లయన్ నరేందర్ రెడ్డిపాల్గొన్నారు.

## గన్నోజు గోపాలచారి విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డుకు ఎన్నిక

నాగర్ కర్నూల్, నవంబర్ (10 (ప్రజా జ్యోతి) :



నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పని చేస్తున్న గన్నోజు గోపాలచారి విశ్వకర్మ గ్లోబల్ లీడర్ అవార్డుకు ఎన్నికయ్యారు. ఈ నెల 13న ఢిల్లీలోని అంబేద్కర్ భవన్లో జరిగే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతులమీదుగా అవార్డును అందుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రైతుల రుణమాఫీ, 25 లక్షల ఉద్యోగాలు

### మహారాష్ట్రలో బీజేపీ మేనిఫెస్టో విడుదల

మహారాష్టలో అసెంబ్లీలో విజయం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఎన్నికలకు కొద్ది సమయం ఉండడంతో కూటమి, ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది.

ముఖ్యంగా రైతుల రుణమాఫీ గురించి తొలిసారి ప్రస్తావించింది. ఇంకా మేనిఫెస్టోలోని కొన్ని అంశాలు మీకోసం..మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం కొద్దిరోజులు మాత్రమే ఉంది. దీంతో అధికార బీజేపీ-మహాయుతి కూటమి తమ అస్త్రాలను బయటపెట్టింది. ఇందులోభాగంగా ఆదివారం కూటమి మేనిఫెస్టోని విడుదల చేశారు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా. ముంబై బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రులు అమిత్ షా, పియూష్ గోయల్, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు కూటమి సంకల్ప్ పత్ర పేరుతో విడుదల చేశారు. మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడానికి తొలిసారి రైతు రుణమాఫీ అస్త్రాన్ని తెరపైకి తెచ్చింది బీజేపీ కూటమి. అన్నదాతలకు రుణమాఫీని ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న లడ్కీ బహిన్ యోజన కిందట ఇస్తున్న మొత్తాన్ని రూ. 1500 నుంచి రూ. 2,100 పెంచుతున్నట్లు పేర్కొంది. 11 లక్షల మంది మహిళలకు ఇస్తున్న లక్షపతి దీదీ పథకాన్ని, 50 లక్షల మందికి విస్తరించనుంది. వృద్ధులకు ఇస్తున్న రూ.1500 నుంచి రూ.2,100 పెంచుతున్నట్లు వెల్లడించింది. రాబోయే ఐదేళ్లలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని సంకల్ప్ పత్ర పేరులో పేర్కొంది బీజేపీ కూటమి. పరిశ్రమలను ప్రోత్సహించే క్రమంలో రూ. 25 లక్షల వరకు సున్నా వడ్డీ రుణం ఇస్తామని తెలిపింది. ఎరువులపై జీఎస్టీ తిరిగి రైతులకు ఇస్తామని వెల్లడించింది.ఎంఎస్పీ కంటే తక్కువ పంటలు కొనుగోలు చేసిన రైతులకు బవంతర్ యోజన ద్వారా పరిహారం అందిస్తామన్నారు. ఓవరాల్‌గా కీలకమైన అంశాలపై ప్రధానంగా ఫోకస్ చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో టెక్నాలజీ బలోపేతం కోసం విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామన్నది మరో కీలకమైన పాయింట్.ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీకి అసలైన పోటీ మహా వికాస్ అఘాడీతోనని పునరుద్ఘాటించారు. తమ మేనిఫెస్టో మహారాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయన్నారు. రైతులను గౌరవించడం, మహిళలకు ఆర్థికంగా పైకి తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని నొక్కి వక్కానించారు.ఉద్ధవ్ థాక్రేని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. వీర్ సావర్కర్ గురించి సానుకూలంగా మాట్లాడేలా రాహుల్‌గాంధీని ఒప్పిస్తారా? బాలాసాహెబ్ ఠాక్రే గురించి కాంగ్రెస్ నాయకుడ్ని మెచ్చుకునే చెబుతారా అంటూ హిస్టరీని తెరపైకి తెచ్చే ప్రయత్నం చేశారాయన. నవంబర్ 6న మహారాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది కాంగ్రెస్. ఇరు పార్టీల మధ్య మేనిఫెస్టో విడుదల కావడంతో రెండు కూటముల మధ్య మాటల యుద్ధం పెరిగే అవకాశముంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. మొత్తం 288 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరగనుంది.

### ఇక్కడ హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రేవంత్ అబద్ధాలు

హారాష్ట్ర ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఇక్కడి మోసాలు చాలవన్నట్లు అక్కడ కూడా ఇదే తరహాలో కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికి 11 నెలలు అవుతోందని.. మహిళలకు డబ్బులు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో హామీలు అమలు చేసినట్లు చెబుతున్నారన్నారు. "అధికారంలోకి వచ్చిన వారంలోనే రుణమాఫీ చేస్తామన్నారు.. చేశారా? కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయలేదు. 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారు. ఇంకా 22 లక్షల మందికి చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చింది. హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు తప్పామని అక్కడ చెప్పాలి. రైతు భరోసా లేదు.. రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నామని మహారాష్ట్రలో చెప్పారు. అన్నదాతలకు ఎవరికైనా బోనస్ వచ్చిందా? 11 నెలల్లో రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లూ కట్టలేదు.. కానీ కూలుస్తున్నారు. పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా? 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మీరు ఇచ్చిన 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది ఎవరు? ఇప్పటి వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు. 'అధికారంలోకి రాగానే తొలి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నరు.. 2023 డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినమని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలి.



# ఇల్లందుపై అధికారులకు కనికరమెందుకో?

## రెస్టారెంట్స్, హెూటల్‌లలో తనిఖీలు ఎక్కడ!

- నాణ్యత ప్రమాణాలపై పట్టింపు లేదా?
- కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- కమర్షియల్ సిలిండర్ల వినియోగం శూన్యం!
- డోమెస్టిక్ సిలిండర్లతోనే నిర్వహణ!
- అధికారులకు ఇల్లందు కనిపించడం లేదా?
- విచ్చలవిడిగా గ్యాస్ సిలిండర్ల వినియోగం
- గ్యాస్ సిలిండర్లు ఎక్కడ నుండి సరఫరా అవుతున్నాయో!
- ఏమైనా లోపాయికారి ఒప్పందమే కారణమా?
- ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ!

పెట్టేవాడు మనవాడైతే ఏ మూలకు కూర్చున్న కడుపు నిండా పెడతాననే నాడుడి మాట ఫుడ్ సేఫ్టీ, పౌర సరఫరాల శాఖ అధికారుల తీరు వల్ల ఇల్లందుపై అధికారులకు కనికరమెందుకో అనే ఆరోపణలకు అద్దం పడుతుందనేది స్పష్టమవుతుంది. గత కొన్ని నెలల క్రితం హైదరాబాదులో పలు రెస్టారెంట్స్, హెూటల్స్ పై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు చేయడంతో ఎన్నో విషయాలు వెలుగులోకి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సుమారుగా అన్ని జిల్లాల్లోని రెస్టారెంట్స్, హెూటల్స్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించడం జరిగింది.



ఇల్లందు, నవంబర్ 10, ప్రజాజ్యోతి:
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో సైతం తనిఖీలు చేపట్టారు. కానీ సంబంధిత అధికారులకు ఇల్లందుపై ఎందుకంత ప్రేమో అర్థం కానీ పరిస్థితి. ఇప్పటివరకు ఇల్లందులోని రెస్టారెంట్స్, హెూటల్స్ పై నామమాత్రంగా తనిఖీలు చేసిన దాఖలాలు లేవనేది వాస్తవం. మరి ముఖ్యంగా రెస్టారెంట్స్, హెూటల్ లలో సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పిన దాఖలాలు లేవని ఇల్లందులో జోరుగా ప్రచారం జరుగుతుంది. అసలు రెస్టారెంట్స్, హెూటల్ లలో నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతున్నారా అనేది కూడా పరిశీలించకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్స్, హెూటల్ లలో ఎలాంటి వస్తువులు వాడాలో.. ఏవి వాడకూడదో తనిఖీలు చేపట్టి సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేయాల్సిన వారే కరువయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఇంత వరకు బాగానే ఉన్న అసలు రెస్టారెంట్స్, హెూటల్స్ లలో డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ కేవలం కమర్షియల్ సిలిండర్లతోనే కొనసాగించడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నప్పటికీ ఆ శాఖ అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇల్లందులోని రెస్టారెంట్స్, హెూటల్స్ కు రోజుకు సుమారుగా 100 కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నట్లు సమాచారం. అసలు గ్యాస్ ఏజెన్సీ ల నుంచి రోజుకు వందల సంఖ్యలో గ్యాస్ సిలిండర్లు దొడ్డిదారిలో రవాణా చేస్తున్నారా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా గ్యాస్ ఏజెన్సీలకు ఎంతమంది వినియోగదారులు ఉంటే అన్ని సిలిండర్లను మాత్రమే సరఫరా చేయడం జరుగుతుంది. కానీ చాలా వరకు ఒక్కో వినియోగదారుడు నెలకు ఒక్క సిలిండర్ వాడకపోవడం వల్ల ఏజెన్సీల నిర్వాహకులు వాటిని రెస్టారెంట్స్, హెూటల్ లకు మళ్లిస్తున్నట్లు తెలుస్తుంది. రెస్టారెంట్స్, హెూటల్ లలో సిలిండర్ల వినియోగంపై అధికారులు దృష్టి సారించకపోవడం వల్ల ఏమైనా లోపాయికారి ఒప్పందం జరిగిందా అనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఫుడ్ సేఫ్టీ, పౌర సరఫరాల శాఖ అధికారులు రెస్టారెంట్స్, హెూటల్ లలో ఆకస్మిక దాడులు చేయాలని లేని యెడల ఆ శాఖపై వస్తున్న ఆరోపణలు నిజమయ్యే అవకాశం లేకపోలేదు.

## వెంకటాద్రిపేట్ లో సమగ్ర సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ టౌన్ నవంబర్,10 (ప్రజాజ్యోతి)

ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇంటింటి కుటుంబ సర్వేలో సమగ్ర సమాచారాన్ని



సేకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రిపేట్ వార్డు నెంబర్ 6లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరును, నిర్ణీత ఫారాలలో ఆయా కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల గణన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే గ్రామ పంచాయతీలతో పాటు నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ పట్టణాలలో సజావుగా సాగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాలను ఎన్యుమరేషన్ బ్లాక్ లుగా విభజించడం జరిగిందని, ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు సర్వే నిర్వహించాల్సిన తీరుపై శిక్షణా తరగతుల ద్వారా క్షుణ్ణంగా అవగాహన



కల్పించామని అన్నారు. సమగ్ర సర్వేను ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేలా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి సంశయాలకు లోనవకుండా ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రత్న కళ్యాణి, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఫాసిజానికి వ్యతిరేకం పోరాడాలి

### సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు రామయ్య

గోదావరిఖని , నవంబర్ 10(ప్రజాజ్యోతి):
అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ (ఎంఎల్)



మాస్ లైన్ ప్రజా పంథ రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్గాం మండలం పెద్దంపేటలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విప్లవోద్యమ రథసారదులు తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,దేవులపల్లి వెంకటేశ్వరరావు,చారు మజుందార్,రామనర్సయ్య య్య, రాయల సుభాష్ చంద్రబోస్, డి.వి.కృష్ణ ఎల్లన్న,పూనెం లింగన్న అమరులు ఆదివాసీల హక్కులు, భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం నిరంతరం ప్రజా సమస్యల పై పోరాటాలు నిర్వహించినారని గుర్తు చేశారు.సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నందిరామయ్య మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ప్రజల కోసం పోరాడి అనేకమంది అమరులయ్యారని,ఆశయాల సాధనలో కార్యకర్తలు పని చేయాలని వారు పిలుపునిచ్చారు.,ప్రతి వ్యక్తి చనిపోవడం సహజమని కానీ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేయటం, ప్రజల కోసమే చనిపోవడం హిమాలయ పర్వతాల కన్నా గొప్పదని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని, వారు అన్నారు ఈ దేశంలో మతన్మాదం విష కోరలై ప్రజల మీద, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్ల కోసం, సీట్ల కోసం, కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకుంటున్నారని తిరిగి ప్రజలకు చేసిందేమీ లేదని, దేశంలోనే ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఉందని, అన్నదమ్ములు లెక్క ఉండే ప్రజలను క్రిస్టియన్ల పేరుతో, ముస్లిం మతం పేరుతో, హిందూ మతం పేరుతో ప్రజలను విడదీసి ఓట్ల కోసం, సీట్ల కోసం దోపిడీ చేయటం కోసం పాలక పార్టీలు ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాయని ప్రజలు గ్రహించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తే వాటిని వ్యతిరేకించాలని, మత ఉన్మాదానికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని లేకపోతే కుల కొట్లాటలు మత కొట్లాటలు జరిగి ప్రజలు నష్టపోతారని ఆ మధ్యకాలంలో మణిపూర్లో వందలాదిమంది గిరిజనులను మతం పేరుతో మారణహెూమం సృష్టించి అనేక మంది చావుకి కారణం అయ్యారని ఇలాంటి ఘటనలు జరగకుండా అధిక ధరల వ్యతిరేకంగా, కార్పొరేట్ వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని, నిత్యవసర వస్తు ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.పోరాటాలు లేకుంటే పాలకులు ధరలు పెంచుతారని పెరిగిన ధరల వలన ప్రజలకు నష్టమని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసిమెలిసి బ్రతకాలని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.భూమికోసం భుక్తి కోసం పోరాడి అమరులయ్యారని, వారి ఆశయ సాధన కోసం ప్రజలు పోరాడాలని ప్రజల హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెద్దంపేట గ్రామం విప్లవాలకు కేంద్రంగా ఉందని,ఈ ఇటీవలే కాలంలో ఈ గ్రామాన్ని విచ్చిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు..అమరవీరుల సంస్మరణ సభను విచ్చిన్నం చేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగాయన్నారు.వాటన్నింటినీ తిప్పి కొట్టి బహిరంగ సభను విజయవంతం చేసిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఐక్యతను, స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.విప్లవ కేంద్రంగా ఉన్న పెద్దంపేట ను గత పూర్వవైవాన్ని తెచ్చేందుకు ప్రతి విప్లవకారుడు కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు .అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు జిందం రాంప్రసాద్, గుమ్మడి వెంకన్న,ఆడెపు శంకర్,గొల్లపల్లి చంద్రయ్య,మార్త రాములు,గూడూరు వైకుంఠం,కోడిపుంజుల లక్ష్మీ,కట్ట తేజేశ్వర్, మార్త రాధ,పెండ్యాల సాయక్క,తిగుట్ల రాములు,బండి అశోక్,కలవల రాయమల్లు, వేముల లక్ష్మణ్,తుళ్ల మునేందర్, కోల సరోజ, అమరవీరుల బంధుమిత్రులు పెద్దంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం

ఐఎండి సూచనల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో రాగల 36 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తదుపరి రెండు రోజుల్లో అల్పపీడనం పశ్చిమ దిశగా నెమ్మదిగా కదులుతూ తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు కదులుతుందని వెల్లడించారు. మరోపక్క ఆవర్తనం నుండి నైరుతి బంగాళాఖాతం మీదుగా తూర్పుమధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉదన్నారు.దీని ప్రభావంతో మంగళ, బుధ,గురువారాల్లో(12,13,14 తేదీల్లో) రాయలసీమ, దక్షిణకోస్తాలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.రాబోయే నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

## అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు

మొదటిపేజీ తరువాయి..

పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్ గా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న భట్టి విక్రమార్క.. అక్కడి కార్యకర్తలతో బూతు స్థాయి మీటింగుల్లోనూ, బహిరంగ సభల్లోనూ పాల్గొంటూ అక్కడి కూడమిని గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదివారం నాడు జార ండ్ లోని రాంఘర్ నియోజకవర్గ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో, చిత్తార్పూర్ సీ, డీ బ్లాక్, రాజరప్ప బహిరంగ సభలో పాల్గొన్న భట్టి విక్రమార్క.. నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనో క్యాపిటలిస్ట్ నుంచి జార్ఖండ్ కు విముక్తి కల్పించాలని, ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేశారన్న భట్టి విక్రమార్క.. విద్వేషాలను రగిలించే వారి చేతిలో దేశాన్ని పెట్టవద్దని, ప్రేమ ద్వారా అన్ని



జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామనే సందేశాన్ని ఇచ్చారని అన్నారు. బీజేపీ పార్టీ దేశంలోని సంపదల్ని, ప్రభుత్వ రంగ సంస్థల్ని అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారంటూ మండిపడ్డ భట్టి విక్రమార్క.. అలాంటి వారి నుంచి దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఎన్నో విలువైన సహజ వనరులున్న జార్ఖండ్ లో.. కూటమి అభ్యర్థుల గెలుపు ద్వారానే వాటికి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. బీజేపీ వాటన్నింటినీ దోపిడీదారుల చేతిలో పెట్టాలని చూస్తుందని ఆరోపించారు. వారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సింది రాష్ట్ర ప్రజలే అని తెలిపారు. దేశ సంపదను జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలన్న భట్టి విక్రమార్క.. దానికోసం ముందుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్ని సూచించారు. అలా జరగాలంటే.. కూటమి విజయం సాధించాలని అన్నారు.

జార్ఖండ్ ప్రజలు డబ్బుకు లొంగిపోయే రకం కాదన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి.. వారికి వివేచన, విచక్షణ ఉందని దానిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని మార్గనిర్దేశం చేశారు.

## విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి

మొదటిపేజీ తరువాయి..

విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు, విద్యా రంగాన్ని పునరుద్ధరించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. "మనిషిని బహిర్గతంగానూ, అంతర్గతంగానూ వికసింపచేసే విద్య మాత్రమే నిజమైన విద్య" అని స్పష్టం చేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా, మౌలానా ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ముఖ్యమైన పరిశోధనలు, ఉద్యమాలు ప్రజలకు అందించారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే దిశగా, "విద్యా కమిషన్"ను ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతికి పెద్ద ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కమిషన్ ప్రపంచ నిబద్ధతలతో పోటీ చేయగలిగే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే నూతన క్రీడా పాలసీ రూపుదిద్దుకోనున్నది, ఇది విద్యార్థులను "ఆల్ రౌండర్లుగా" తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంది. ఆత్మన్యూనత నుంచి, చదువు బానిసత్వం నుంచి విద్యార్థులను విముక్తి చేయడం, విద్యార్థుల నిజమైన స్వేచ్ఛను ప్రసాదించడం, వారి జీవిత పరమార్థాన్ని వెలికితీయడం అనేది ఈ పాలసీకి ప్రధాన లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఆమె యువతకు సైతం ఒక సందేశం ఇచ్చారు. "ఒక వ్యక్తి జ్ఞానాన్ని ఆర్జించినపుడు ఆ వ్యక్తి, ఆ సమాజం ఉన్నత శిఖరాలకు చేరగలుగుతుందని" అన్నారు. జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం ద్వారా సమాజంలో తమ పాత్రను పోషించాలని యువతను ప్రేరేపించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967